నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 24, అక్టోబర్ 2024 16 పేజీలు





# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

ముస్తాబైన సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం

16వ పేజీలో...



# అవినీతి కంపును వదిలించేందుకు రంగం సిద్ధం

**రాష్ట్ర విజిలెన్స్ శాఖకు చేరిన పిసిబి అవినీతి చిట్టా**

**గోప్యంగా కూపీ లాగుతున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు**

**కెమికల్ అక్రమార్కులపై ఉక్కుపాదంకు మోపేనా..**

భువనగిరి, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యాలను క్షీణింపజేసే ప్రాణాంతకమైన రసాయన వ్యర్ధ పదార్దాలను బహిరంగ ప్రదేశాల్లో యదేచ్ఛగా వదులుతున్నాగానీ పట్టించుకోని పర్యావరణ పరిరక్షణ అధికారులపై కొరడా జులిపించేందుకు రంగం సిద్ధమైంది. పిసిబి అధికారులకు ఇంపుగా అలవాటైన అవినీతి కంపును వదిలించేందుకు విజిలెన్స్ శాఖ ఆదారాలను సేకరించే పనుల్లో నిమగ్నమైనట్లు సమాచారం. కాలకూట విషం లాంటి వ్యర్థాలు ప్రజల ఆయుస్సు ను తగ్గిస్తున్న ఫార్మా కంపెనీలపై కొరడా జులిపించాల్సి న కాలుష్య నియంత్రణ మండలి మామూళ్ల మత్తుల్లో జోగుతున్న అధికారుల భరతం పట్టేందుకు విజిలెన్స్ శాఖ గోప్యంగా ఆరా తీస్తున్నట్లు తెలియవచ్చింది. కాలుష్య నియంత్రణ మండలి అధికారుల పనితీరును ప్రజల్లో వెల్లువెత్తుతున్న విమర్శలపై 'వార్త' జాతీయ తెలుగు దినపత్రిలో వచ్చిన వరుస కథనాలతో రాష్ట్ర స్థాయిలోని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగాలు స్పందించి అవినీతి



2 లో..

# భార్యలు ధర్నా..! భర్తలు సస్పెన్షన్...!!



2లో...

**బెటాలియన్ పోలీసు అధికారుల నిర్వాకం**

**పోరాటానికి సిద్ధమైన పోలీసులు**

నల్గొండ బ్యూరో, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో కలకలం రేగింది. భార్యలు ధర్నా చేయడంతో కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. దీంతో వందలాది కుటుంబాలు

# భూ వివాదంలో అన్నను చంపించిన తమ్ముడు

**-హత్య కేసులో నిందితుల అరెస్ట్**

**-వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు**

మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

భూ వివాద విషయంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరుగుతున్న గొడవల నేపథ్యంలో కిరాయి గుండాలతోఅన్నను హత్య చేయించిన తమ్ముడుతో పాటు మరికొందరు నిందితులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డిఎస్‌పిరాజశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ



2లో...

మాడ్గులపల్లి మండలం నారాయణపురంగ్రామానికి చెందిన కాకునూరి నర్సింహ్మాకు ముగ్గురు కుమారులు కాగా కాకునూరు లింగయ్య, కాకునూరి కొండయ్యలు గత 20ఏళ్ల క్రితంగ్రామ



2 లో..

# అర్హులను తేల్చేందుకు యాప్

**దరఖాస్తులను యాప్ లో ఫీడ్**

**ఇందిరమ్మ గృహాల కమిటీల ఎంపిక పూర్తి**

**పట్టణ ప్రాంత లబ్దిదారుల ఎంపికకు మరో యాప్**

**పకడ్బందీగా లబ్దిదారుల ఎంపికకు చర్యలు**

**సర్వే ప్రారంభించేందుకు అధికారులు**

ప్రభాతవార్త, సూర్యాపేట :

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రజా పాలనలో పెద్ద సంఖ్యలో

## కాలుష్య అధికారులపై విజిలెన్స్ అవినీతి కంపును వదిలించేందుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

కంపులో కూరుకపోయిన అధికారుల బాగోతాల చిట్టాపై ప్రత్యేక కోణంలో వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్, బొమ్మల రామారం మండలాల పరిధిలో కొనసాగుతున్న ఫార్మా కంపెనీల్లో కొన్ని కంపెనీల నిర్వాహకులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రాణాంతకమైన విష రసాయన పదార్థాలను వదులుతున్న వ్యవహారాలపై కొరడా జులిపించాల్సిన పిసిబి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. రసాయన పరిశ్రమల్లో నిబంధనలను గాలికి వదిలేస్తూ అమాకుల ప్రాణాలను బలితీసుకుంటున్న ఫార్మా కంపెనీల వ్యవహారాలపై పరిశోధనాత్మకమైన వార్త కథనాలతో వెలుగులోకి రావడంతో జిల్లా కాలుష్య నియంత్రణ మండలితో పాటు ఇతర అనుబంధ శాఖల అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వరుస కథనాలతో వ్యర్థ రసాయనాల మాఫియా ఆగడాలపై అధికారులు స్పందించే తరహాలో వరుస కథనాలు వెలువడిన తరుణంలో స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో పాటు స్థానిక సామాజిక కార్యకర్తలు రాష్ట్ర స్థాయిలోని పిసిబి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆలస్యంగా కాళ్లు తెరిసిన కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను విస్మరిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమల నిర్వాహకులపై కొరడా జలిపించేందుకు రంగం సిద్ధమైంది. అందుకు కారణమైన రసాయన కంపెనీలను మూసివేసేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉత్తర్వులు జారీ చేసేందుకు సకరత్తు పూర్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## భార్యలు ధర్నా..! భర్తలు సస్పెన్షన్....!!

(మొదటి పేజీ తరువాయి..)

ఆందోళన చెందుతున్నాయి. నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న 12వ బెటాలియన్ కానిస్టుబుళ్ల భార్యలు తమ భర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఆందోళనకు దిగారు. అయితే అధికారులు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సింది పోయి ఆందోళన చేసిన వారి భర్తలను సస్పెండ్ చేశారు. బెటాలియన్ ఉన్నతాధికారులు ధర్నాలో పాల్గొన్న వారిని గుర్తించి కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న 20 మందిని మంగళవారం సస్పెండ్ చేశారు. పోలీసుల కుటుంబ సభ్యులు ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు తమిళనాడు, కర్ణాటక తరహాలో ఏక్ పోలీస్ వ్యస్థని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రహదారిపై కాసేపు ధర్నా చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించారు. సస్పెండ్ చేస్తున్నట్టు మౌఖికంగా చెప్పిన అధికారులు వారికి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఈ విషయమై వివరణ కోరేందుకు ప్రయత్నిస్తే బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్‌రావు స్పందించలేదు.

# అర్హులను తేల్చేందుకు యాప్

(మొదటి పేజీ తరువాయి..)

దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే స్వీకరించిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్లో నమోదు చేశారు. ఇప్పటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కూడా ఎంతో మంది ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తులను అందజేస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలు, కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులను కూడా స్వీకరించింది ఇందిరమ్మ గృహాల కమిటీలను కూడా గ్రామ, పట్టణ స్థాయిలో ఎంపిక చేశారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంది. భాగంగానే ఇందిరమ్మ గృహాల కమిటీలను ఎంపిక చేసి ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేసేందుకు ప్రభుత్వము ప్రత్యేక యాప్‌ను ప్రవేశ పెట్టింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వము ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు ఈ యాప్ ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంకూడా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ గృహాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు, అర్హులైన లబ్దిదారులను తేల్చేందుకు ఈ యాప్‌ను అర్హులైన లబ్ధిదారులను తేల్చేందుకు మరో యాప్‌ను ప్రవేశపెట్టనున్నారు. అర్హత ఉంటేనే దరఖాస్తు దారుడి ప్రక్రియ ముందుకు సాగుతుంది. లేని పక్షంలో డిలీట్ అవుతుందది. ఈ యాప్‌ద్వారా త్వరలో అధికారులు సర్వే ప్రారంభించేందుకు సమయతమవుతున్నారు. అసలైన లబ్దిదారులు ఎవరు అనేది యాప్ తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వము పేదలకు గృహాలు ఇచ్చేందుకు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకము అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యాప్ రూపొందించింది. గృహాలు పొందే వారి వివరాలను అర్హతలను యాప్‌లో ఫీడ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరించాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా ప్రజా పాలనలో, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా ఈయాప్‌లో ఇక పీడ్ చేయనున్నారు. దరఖాస్తు దారుల వివరాలను యాప్‌లో పొందుపరచగానే పథకానికి దరకాస్తు దారులకు అర్హత ఉందో లేదో యాప్ వెంటనే తేల్చనుంది. యాప్ ఆధారంగా అర్హత ఉన్న దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకునేందుకు అధికారులు నిర్ణయించారు. వాటి ఆధారంగానే ఇందిరమ్మ గృహాల కమిటీల సభ్యులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హతలను పరిశీలిస్తారు ఆ తర్వాత అర్హుల జాబితాలను సిద్ధం చేస్తారు. యాపోన్ల పొందుపరచి కేంద్రానికి నివేదిస్తారు. కేంద్ర ప్రభుత్వము కేవలము గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు గృహాలను కేటాయించేందుకు మాత్రమే ఈ యాప్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులను తెరిచేందుకు మరో యాప్పు రూపొందించేందుకు ప్రయాత్నిస్తుంది. అనంతరము కేంద్ర ప్రభుత్వ యాప్‌కు అనుసంధానం చేస్తారు. ఈ రెండు యాప్‌లలో పొందుపరిచిన వివరాలు కేంద్రానికి చేరుతాయి. యాప్ అర్హులైన లబ్దిదారులని తేల్చిన వెంటనే లబ్దిదారుల ఎంపిక చేస్తారు. గతంలో ఇందిరమ్మ గృహాలతో పాటు, డబల్ బెడ్‌రూమ్ గృహాల కేటయాంపులో కూడా అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వచ్చాయి. పలుచోట్ల ఆందోళనలు కూడా చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చాలా ప్రాంతాల్లో వివిధ పార్టీల నాయకులు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. నేటికీ డబల్ బెడ్‌రూమ్ గృహాలు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. చాలా చోట్ల పంపిణీ కూడా చేయలేదు. ఈ క్రమంలోనే విమర్శలు రాకూడదని ఉద్దేశంతో పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసేందుకు యాప్‌లను రూపొందించి అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ గృహాల కేటాయింపుకు ప్రభుత్వము పకడ్బందీ చర్యలు చేపట్టింది. రెండు మూడు రోజుల్లో సర్వే ప్రారంభించినందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించనున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ గృహాల ఎంపిక విషయంలో పకడ్బందీగా వ్యవహరించనుంది.

## భూ వివాదంలో అన్నను చంపించిన తమ్ముడు

(మొదటి పేజీ తరువాయి..)

శివారులో అరు ఎకరాల భూమిని కొనుగోలు చేసి లింగయ్య పేరున పట్టా చేయించుకున్నారు. కాగా లింగయ్య మృతి అనంతరం కొండయ్యతెలియకుండా చిన్న తమ్ముడు కాకునూరి శ్రీను భూమిని తన పేరున పట్టా చేయించుకున్నాడు. ఈ విషయం తెలిసిన కొండయ్య పలుమార్లుగ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టినట్లు తెలిపారు. ఈ భూమి విషయమై ఇరువురి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతుండడంతోశ్రీను కిరాయి వ్యక్తులతో కలిసి ఈనెల 16న నారాయఫురం గ్రామంలోని ఇంటి వద్ద ఉన్న కొండయ్యపై కత్తులతో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే అసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు డిఎస్‌పి పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు హత్యకుకారణమైన నారాయణపురం గ్రామానికి చెందిన కాకునూరు శ్రీను, నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామానికి చెందినవేముల నాగరాజు, నల్లగొండలోని శాంతినగర్‌కాలనీకి చెందిన పందిరి లింగస్వామి, చీరాల సురేష్, మునుగోడు మండలం గూడపూర్ గ్రామానికిచెందిన జిట్టబోయిన వెంకన్నలను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. నిందితులను పట్టుకున్నమిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ కృష్ణయ్యలను డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అభినందించారు.

## ఇద్దరు మావోయిస్టు మిలిషియా సభ్యులు అరెస్టు

### -ఇద్దరి వ్యక్తుల నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరు, నగదు స్వాధీనం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో మిలేషియా సభ్యులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 50 మీటర్ల కార్‌డెక్స్ వైరును, రూ.11,500 నగదును పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దుమ్ముగూడెం సీఐ అశోక్ బాబు ఆదేశాలతో ఎస్సై వెంకటప్పయ్య, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఈ కాయ్ సిబ్బందితో దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామ శివారులో పెద్ద బండి రేవు గ్రామానికి వెళ్లే ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు బుధవారం చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు రెండు తెల్లటి సంచులు తీసుకొని పెద్ద బండిరేవు గ్రామంవైపు అనుమానస్పదంగా వెళ్తుండగా పోలీసులకు కనిపించారు. వారు ఇద్దరిని అపి వివరాలు సేకరించగా పొడియం కమ్లు(రాజ్‌కుమార్), మడకం సోంబారు గంపూరు గ్రామం గంగళూరు పోలీస్ స్టేషన్ పరిధి బీజాపూర్ జిల్లా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా సుమారు 50 మీటర్ల కార్‌డెక్స్ వైర్ గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. వారిద్దరు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ గంపూరు ఆర్పీసీలో మిలిషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, గంగుళురు ఏరియా సెక్రటరీ అయిన మొడియం దినేష్(డివిసీఎం) ఆదేశాలతో గంపూర్ ఆర్పీసీ మిలిషియా కామేండర్ మొడం వేదతో కలిసి పేలుడు పదార్థాల కొనుగోలు కొరకు దినేష్ ఇచ్చిన రూ.20వేల నగదును తీసుకొని సుమారు నెల రోజుల క్రితం కుక్కునూరు గ్రామం వచ్చినట్లు తెలిపారు. ఆ గ్రామ సమీపంలోనే మిర్చితోటలలో కూలి పనులు చేసుకుంటూ ఉండగా 22.10.2024 మంగళవారం రోజున మొడం వేద కార్‌డెక్స్ వైర్లను తీసుకువచ్చి వీరిద్దరికి వైర్లు ఇచ్చి మొడియం దినేష్‌కు ఇవ్వమని తెలిపాడని, అట్టి వైర్లను బుధవారం ఉదయం కుక్కు నూరు నుండి ఛత్తీస్ఘఢ్‌లో ఉన్న గంగుళురు ఏరియా కమిటీ సెక్రటరీ మొడియం దినేష్‌కు ఇవ్వడానికి వెళుతున్నట్లు వారు తెలిపారు. దీంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి కాం`డెక్స్ వైర్లు, రూ.11,500 నగదు స్వాధీన పరుచుకొని వారిద్దరిని అదు పులోకి తీసుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎ స్సై గణేష్ మిలిషియా సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాయమైన పైపులపై విచారణ

### ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌సి కృపాకర్ రెడ్డి ఆదేశాలు

### విచారణ అధికారిగా ఎస్సీ నరేందర్‌రెడ్డి

### వార్త కథనాలకు స్పంధన

*సత్తుపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఇంట్రా విలేజ్ పథకం కింద గ్రామాల్లో ప్రజలకు ( తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆనాడు నాణ్యమైన పీవిసి సుధాకర్ పైపులు 8, 10, 12,14 అంగులాల మందం కలిగిన 20 అడుగుల పొడవుగల పైపులు ఇబ్బడి ముబ్బడిగా తయారీ కంపెనీ నుండి ఇక్కడికి తరలించడం జరిగింది. ఆర్‌డబ్లూఎస్ శాఖ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మిగిలిన పైపులు నిల్వ ఉంచిన ప్రాంతం పైపుల మాయమైన సంగతి గమనించి వార్త దినపత్రికలో ప్రచురితం చేసేంత వరకు సంబంధితశాఖ అధికారులెవరూ స్పందించకపోసరికి ఆ శాఖ తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించకుండా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో దొంగల పాలై మాయమయ్యాయని ఇట్టి విలువైన పైపుల మాయం వెనుక సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ ప్రమేయం కొటొచ్చినట్లు కనిపిస్తుందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పైపుల పథకం జరిగిన దాదాపు నాలుగేళ్లు గడుస్తున్నా పైపుల నిల్వ, ఎన్ని పైపులు వాడారు ? ఎన్ని రికార్డు చేశారు. ఎన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించారు అనే విషయం దిక్కు దివానం లేకుండా పోయిందని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి.

**వేంసూరుకు 16 వేల పపులు :**

వేంసూరు మండలంలో 35 గ్రామాల్లో ఈ పథకం కింద 101. 594 కిలో మీటర్లు వేయడానికి మంజూరైనాయి. ఇందులో 97 కిలోమీటర్ల చొప్పున కిలోమీటరకు 166 పైపులు లెక్కతో వేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ లెక్కన ఇంకా 4.5 కిలోమీటర్లకు మిగిలిన 742 పైపులు ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సి ఉంది. కానీ ఇప్పుడు నిల్వ ఉన్న ప్రదేశంలో కేవలం 51 పైపులు మాత్రమే మిగిలి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిగిలిన 691 పైపులు మాయ మైనట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వ ఆస్తులు స్వాధీనం చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

**విచారణ అధికారిగా ఎస్ఇ నరేందర్‌రెడ్డి :**

విలువైన ప్రభుత్వ ఆస్తులు ఆదృశ్యమైయ్యా యని వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో హైదరాబాదు గ్రామీణ నీటి పారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి స్పందించి ఎట్టకేలకు ఈ పైపుల మాయం పట్ల సమగ్ర విచారణ జరిపి నివేధిక అందించాలని విచారణ అధికారిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ నరేందర్‌రెడ్డిని నియమించినట్లు బుధవారం ప్రభాతవార్తకు చె ప్పారు. పై మండలానికి యలార్ట్ అయిన పైపులు ఎన్ని ఉపయోగించారు ? ఎన్ని మిగిలినవి ? ఎన్ని కిలోమీటర్ల మేర పైపులు రికార్డు అయ్యాయి ? తదితర వివరాలతో పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేధిక ఇవ్వాల్సిందిగా ఎస్ఈని ఆదేశించినట్లు కృపాకర్‌రెడ్డి తెలిపారు.

# ట్రిపుల్ఆర్ 3జి నోటిఫికేషన్ సమావేశాన్ని బహిష్కరించిన భూ నిర్వాసిత రైతులు

## దక్షిణ భాగంలో చేపట్టినట్లుగా 40 కిలో మీటర్లకు ఉత్తర భాగంలో అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్





*చౌటుప్పల్, అక్టోబర్ 23 పభాతవార్త*

ట్రిపుల్ఆర్ నిరా ్మణంలో దక్షిణ భాగంలో చేపట్టినట్లుగా ఉత్తర భాగంలో సైతం అలైన్‌మెంట్‌ను 40 కిలో మీటర్ల మేర మార్చి భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉత్తర భారంలో భూములు కోలో ్పతున్న రైతులు భారీ ఎత్తున బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ట్రిపుల్ ఆర్ 3జి నోటిఫికేషన్‌లో నిర్వాసితుల సమావేశం నిర్వహించగా రైతులు సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో ఉత్తరం వైపు ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 28 కిలో మీటర్లకు పరిమితం చేశారన్నారు. దీంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ మూడు ముక్కలుగా చీలిపోతుందన్నారు. మున్సిపాలిటీలోని భూములు బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ.3 నుంచి 5 కోట్ల వరకు హెచ్ఎండిఎ వెంచర్‌లో ప్లాట్లు సుమారు రూ.20 వేలకు ధర పలుకుతుందన్నారు. కానీ ప్రభుత్వం పరిహారం కింద ఎకరానికి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఇవ్వడం సరికాదన్నారు. దక్షిణ భాగంలో చేపట్టే విధంగా ఉత్తర భాగంలో సైతం ఔటర్ నుంచి 40 కిలో మీటర్లకు అలైన్‌మెంట్ మార్చాలన్నారు. లేని పక్షంలో బహిరంగ మార్కెట్ భూ ధరలపై పరిహారం అందించాలన్నారు. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీఓలకు వినతిపత్రంలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, సిపిఎం రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, సందగళ్ల మల్లేశం, రాములు, జాల జంగయ్య, శ్రీశైలం, బోరె ం ప్రకాష్‌రెడ్డిలతో పాటు వందల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



: తహశీల్దార్ హరిక్రిష్ణ

**చౌటుప్పల్, అక్టోబర్ 23 పభాతవార్త** రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలని తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎడి వెంకటేశ్వర్‌రావులు అన్నారు. మండలంలోని దండుమల్కా పురం, అల్లాపురం, ఎనగంటితండా, చిన్నకొండూరు గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు బుధ వారం ప్రారంభించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహాలకు పోవద్దన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎిఓ ముత్యాల నాగరాజు, మాజీ సర్పంచులు పబ్బు రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరావు, అత్తపురం భూపాల్‌రెడ్డి, దేప శ్యామ్ సుందర్ ముదిరాజ్, ఎపిఎం ఈ.హరినాయక్, సిసిఎస్‌లు వి.సత్యం, వెంకటేశ్వర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతరహా పరిశ్రమల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

: టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**బీబీనగర్, అక్టోబర్ 23 పభాతవార్త** చిన్నతరహా పరిశ్రమల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం రాయరావుపేట గ్రామంలో చిన్న తరహా పరిశ్రమల ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన అధ్యక్షునిగా పి.బాల నర్సింహాగౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా టి.నాగచారి, జాయింట్ సెక్రటరీగా గోవింద్ తివారీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.జ్యోతి మహేందర్‌రెడ్డి, సభ్యులుగా సిహెచ్.నర్సింహారెడ్డి, మధుసూధనాచారి, ప్రభాకర్, వేణుగోపాలచారి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రాము, అతిరామ్నాయక్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, గ్రామం అంతా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఐఎఫ్ అధ్యఉలు కొండవీటి సుదీర్‌రెడ్డి, టిఐఎఫ్ ప్రధాన కార్యదర్శి మురిపాల గోపాలరావు, బిజెఆర్ఎం రఫిక్, టిజిబిజెడ్ం సంతోష్, ఐలా కమిషనర్ నాగరాజు, మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి యర్కల విజయలక్ష్మీ పాండు రంగంగౌడ్, మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్ పాల్గొన్నారు.

# యాక్టివిటీస్ కేసులపై విద్యార్థులకు అవగాహన



**నిడమనూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రోజువారిగా జరిగే యాక్టివిటీస్ కేసులపై విద్యార్థులకు ఎస్ఐ గోపాల్‌రావు అవగాహన కల్పించారు. బుధవారం నిడమనూరు పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో రోజువారిగా జరిగే యాక్టివిటీస్ కేసులు ఎలా నమోదు చేస్తారు, శిక్షలు ఎలా పడతాయి, నేరాలు జరగకుండా ఎలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే దానిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌతమ్, పీడీ లచ్చయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టపాసుల దుకాణాలకు అనుమతులు తీసుకోవాలి

-సీఐ పులి రమేష్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై జి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దుఖాణదారులు దీపావళి పర్వదినాన టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నట్లైతే బ్యాంకులో చాలన్ కట్టి సమీప పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ అధికారి ధృవీకరణ పత్రంతో పాటు గ్రామాలలో పంచాయతీ అధికారి అనుమతి పత్రం పొందాలని అన్నారు. అలాగే దుకాణం దగ్గర నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు లాంటి అత్యవసరంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఫోటో గ్రాఫర్ మృతి

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అలగడప గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల కింద అలగడపలో వాహనాలు ఢీకొన్న సంఘటనలో అవంతీపురం గ్రామానికి చెందిన పొడిశెట్టినాగయ్య(40) తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడుఫోటో గ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్నాడు. నాగయ్య మృతి చెందడంతో మిర్యాలగూడ ఫోటోగ్రాఫి సభ్యులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ అంతిరెడ్డి
- 3 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- 2 బైక్‌లు స్వాధీనం






**చింతలపాలెం అక్టోబర్ 23 ప్రభాతవార్త** పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసినా, తప్పుదోవ పట్టించినా, అమ్మినా అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ అంతిరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని శోభనాద్రిగూడెం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొంత మంది వ్యక్తులు కొను గోలు చేస్తున్నారనే సమాచారం రావడంతో సిబ ్బందితో అక్కడకు చేరుకోగా సిబ్బందిని చూసి పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో 3 క్వింటాళ్ల బియ్యం. బైక్‌లు, బియ్యం కొనుగోలు చేసే తూకం పట్టుబడివని అన్నారు. పారిపోయిన వారి గురించి ఆరా తీయగా వెంకటేశ్వర్లు, ఏకానందం, పుల్లయ్య, చంద్రం, లక్ష్మణ్, కందకూరి సుధాకర్ తెలిపారు. పట్టుబడిన వాటిని స్వాధీనం చేసుకొని, బియ్యం కొనుగోలు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కిట్స్‌లో ముగిసిన వర్క్ షాప్

*కోదాడ ప్రభాతవార్త:*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మ్యాట్ అండ్ సిము లింక్ వర్క్ షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రైనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. ఈ టెక్నాలజీని ప్రస్తుతం అన్ని రంగాలలో వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులను మూడు రోజులపాటు నిర్వహించినందుకు కళాశాల వారు అతనిని ఘనంగా సత్కరించడం జరిగింది. మూడు రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. వర్క్ షాప్‌లో ప్రతిభ కనబరిచిన పది మంది విద్యార్థినులకు తమ సంస్థలో ఇంటర్నల్ షిప్ అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, విభాగాధిపతి డాక్టర్ మొహమ్మద్ అజాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన నూతన నియామకులు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల మండలం రూరల్ ఎడిఈగా సింధూర్ శర్మ ఎడిఈ టెక్నికల్‌గా నూతనంగా నియామకం అయిన హరీష్ ఏఈ టౌన్ వన్ సతీష్ ఎఈ రాయికల్ నవీన్ నూతనంగా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రాష్ట్రకార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మునగాల ప్రభాతవార్త:
ఈనెల 25, 26, 27 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనున్న భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర రెండోవ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశాని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామన్నారు. ఉద్యమకారులపై అక్రమ కేసులు బనాయించి ముందస్తు అరెస్టులు చేయించి ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాడు పీసీసీ అధ్యక్షుని హోదాలో అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ 6000కు పెంచుతామని, ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్



ఉద్యోగాలను భర్తీ చేస్తామని అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు దివ్యాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. దివ్యాంగులను సమాజాన్ని అణచివేసే కుట్టలు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు చల్లా బ్రహ్మం, మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాసిం, ఎస్టీ సెల్ నాయకురాలు బానోతు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:
స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఎన్నో ఏళ్లగా వేపుగా పెరిగిన వేప చెట్టును ఎలాంటి అనుమతి లేకుండా నరికి వేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుకు పాఠశాల విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు ఎలాంటి సమాచారం లేకుండా వారు లేని సమయంలో ఆదివారం గత నెలలో ఎవరి అనుమతి తీసుకోకుండా పాఠశాలలోని వేప చెట్టుని అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పేరుతో మునగాల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సంఘ బంధం బాధ్యులు కోత మిషన్లను ఉపయోగించి కోసినట్లు తెలిపారు. ఎక్కడికక్కడ ముక్కలు ముక్కలుగా నరికి వేయించి పాఠశాల విద్యార్థులకు నిలవ నీడ లేకుండా చేయడం అన్యాయమని, నరికి వేసిన వేపచెట్టు కట్టెలను ఒకచోట





కుప్పగా చేర్చి అమ్మేందుకు ప్రయత్నం చేయగా గ్రామపంచాయతీ కార్యదర్శి జోక్యంతో అమ్మకం నిలపడల చేసినారని అన్నారు. తక్షణమే స్పందించి సంబంధిత బాధ్యులపై విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని వారు ఎంఈఓ కోరారు. వినితి పత్రాన్ని అందుకున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు స్పందిస్తూ తక్షణమే ఇట్టి విషయాన్నిపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై చర్యలు తీసు కుంటానని తెలిపినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ముస్తఫా, అమరోజు చందు, ఎం.యశ్వంత్, నాగరాజు, రవి, రాజేష్, శివ, అఖిల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు లేని సమాజం ఊహించలేనిది

-సిఐ రామకృష్ణారెడ్డి



**మునగాల ప్రభాతవార్త:** పోలీసులు లేని సమాజం ఊహించలేనిదని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మునగాల ఎంజేఎల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం ఫ్లైఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి వరకు నిర్వహించిన పోలీస్ అమరవీరుల స్మారక శాంతి ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఊపి శాంతిరాలిని ప్రారంభించారు. అనంతరం ఫ్లైఓవర్ అండర్పాస్ బ్రిడ్జి వద్ద అమరవీరులకు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రత రక్షణ, సమాజంలో శాంతి నెలకొల్పడంలో పోలీసు సిబ్బంది, నిత్యం పనిచేస్తున్నారని ఎండ, వాన చలి, రాత్రి పగలు అనే తేడా లేకుండా సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, పౌరుల రక్షణకు 24 గంటలు పని చేసేది ఒక్క పోలీస్ మాత్రమేనని, శాంతి భద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో ప్రతి సంవత్సరం ఎంతోమంది పోలీసు జవాన్లు అమరులవుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, వారి త్యాగాలు ఏమిచ్చినా ఏం చేసినా తీర్చలేనిదని, వారి ఆశయ సాధన కోసం పౌరులు పోలీసులు సిబ్బంది అధికారులు పనిచేయాలని అన్నారు. శాంతియుత సమాజ స్థాపనలో అందరూ కలిసి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది శివ, ఈదయ్య, ఎంజేఎల్ ప్రెస్ క్లబ్ సభ్యులు నరసింహారావు, కృష్ణ కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, సీతారాం, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, శివ, లక్ష్మీనారాయణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టును విస్తరించాలని

నడిగూడెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:
మండలంలోని చాకిరాల గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న కల్వర్టును విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. కల్వర్టు చిన్నగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పక్కనే పొలాలు ఉన్నాయి. ఏమాత్రం జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. నిత్యం ఈ కల్వర్టు గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. నడిగూడెం, సిరిపురం, వల్లపురం, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, త్రిపురవరం తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. రద్దీగా ఉండే రహదారిపై కల్వర్టు ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో విస్తరించి ప్రజలు ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

# కోదాడ సబ్ కోర్టు జడ్జిగా సురేష్

**కోదాడ ప్రభాతవార్త:** కోదాడ సబ్ కోర్టు జడ్జిగా కే.సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జిగా చేస్తూ పదోన్నతిపై సబ్ జడ్జిగా కోదాడ కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు రెగ్యులర్ జడ్జిగా రావడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలువేరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, తమ్మినేని హనుమంతరావు, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీధర్, వెంకటేశ్వర్లు, నవీన్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# నాణ్యమైన విత్తనంతో అధిక పంట దిగుబడి

నడిగూడెం ప్రభాతవార్త:



నాణ్యమైన విత్తనంతోనే అధిక పంట దిగుబడి పొందవచ్చుని శ్రీ రామ సీడ్ సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.వెంకన్న తెలిపారు. బుధవారం శ్రీరంగాపురంలో సాగు చేసిన ఆ సంస్థకు చెందిన వరి రకం ఉష సాగు చేసిన పాడిశెట్టి నర్సింహారావు వ్యవసాయం క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ రకం తక్కువ కలపరిమితిది అని, పిలకలు అధికంగా వస్తాయని దీంతో అధిక పంట దిగుబడి కూడా వస్తుందన్నారు. అగ్గి తెగులు, దోమ పోటు కూడా తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్లు ఎల్.నాగేశ్వరరావు, యాతకుల వీరాస్వామి, ఆదర్శ రైతులు నర్సింహారావు, అనిల్, అల్లు ప్రసాద్ రావు, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

నడిగూడెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:
నడిగూడెం నుండి బరాకత్ గూడెం వెళ్లే ప్రధాన రహదారిపై కృష్ణానగర్ సమీపంలో పలుచోట్ల గుంతలు పడి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాలు కురిసినప్పుడల్లా గుంతలు పెద్దగా అవుతున్నాయి. వాహనాల రాకపోకలతో రహదారి మరింత అధ్వాన్నంగా తయారయింది. తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ తిరిగి యథాస్థితికి చేరుతున్నాయి. నిత్యం ఈ రహదారి గుండా వాహనాలు కోదాడ, మునగాల, సూర్యాపేట తదితర పట్టణాలకు ప్రయాణిస్తుంటాయి. రద్దీ ఎక్కువగా ఉండటంతో గుంటలు మరింత పెద్దగా తయారవుతున్నాయి. గుర్తు తెలియని వారు గుంటల్లో గుద్దుకొని కిందపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. రాత్రి వేళల్లో మరింత ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు జరిపించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# ఆదర్శ పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష విధానాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది. విద్యార్థుల ప్రతిభ విధానానికి తగిన విధంగా విద్య బోధన జరగాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదులు గౌడ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా నిర్బంద పాలన

**సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామంటే సహించేది లేదు**

**పరిశ్రమ వల్ల 12 గ్రామాలు కాలుష్యం**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్**

**నల్గొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణలో జరిగేది ప్రజాపాలన కాదూ... ప్రజా నిర్బంద పాలన అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావాత్ రవీంద్రకుమార్ నాయక్ అని విమర్శించారు. రామన్నపేటలో డ్రై ఫుడ్ పరిశ్రమ పేరుతో భూమి సేకరించి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని వీటి కాలనీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మండిపడ్డారు. డ్రైఫ్రూట్ పరిశ్రమ పేరుతో భూమి సేకరించి సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామంటే సహించేది లేదన్నారు.సిమెంట్ పరిశ్రమ వల్ల రామన్నపేట మండల పరధిలోని 12 గ్రామాలు కాలుష్యం వల్ల ఆగమౌతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పార్టీ పరిశ్రమలకు వ్యతిరేకం కాదూ. ఆ నెపంతో పచ్చని పోలాలను ఆగం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ వనరులను దోచుకునేందుకు అదానీకి రేవంత్ సహకారాన్ని అందించారని ఆరోపించారు. అదానీ గ్రూపు ప్రభుత్వానికి 100 కోట్లు ఇచ్చారని దీనికి ఫలితంగానే ఈ చీకటి ఒప్పందం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో పోలీసు పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామన్నపేట మండలంలో వ్యవసాయ రంగంతో పాటు చేనేత, ఇతర రంగాల అభివృద్ధిని కేసీఆర్ చేస్తే జిల్లా మంత్రులు ఆగం చేస్తున్నారని పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు ఎక్కడికి పోయారో ఎవరికి తెలియదన్నారు. పచ్చని పోలాల్లో మంటపెట్టి అన్నదాతలను రేవంత్ రెడ్డి సర్కారు ఆగం చేస్తుందని ఫైర్ అయ్యారు అంబూజ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా



మా అభిప్రాయాలను చెప్పకుండా మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేయిస్తారా అని మండిపడ్డారు. ప్రజాపాలన ముసుగులో కాంగ్రెస్ సర్కారు అరాచకాలను బిఆర్ఎస్ సాగనివ్వదని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నల్గొండ, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, మాజీ ఆర్వో మాలే శరణ్యరెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, ఏడో వార్డు కౌన్సిలర్ మారగోని గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, రంజిత్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, మాతంగి అమర్, కందుల లక్ష్మయ్య, తిప్పర్తి మహిళా అద్యక్షురాలు కొండ్ర స్వరూప, విద్యార్థి విభాగం నాయకుడు నాగార్జున, కందిమల్ల నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కొడిసెల బాలుడికి రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్టలు

**వాలీబాల్ క్రీడలో అతుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి**

**జిల్లా స్థాయి క్రీడల్లో 26 జట్లతో తలపడెన విద్యార్థి**

**ఈనెల 27న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు హాజరు కానున్న విద్యార్థి**

**ములుగు జిల్లాలోనే విద్యార్థికి ప్రసంశలు**

**హైస్కూల్ హెడ్ మాస్టర్, వార్డెన్ బాలుడిని అభినందించెను**

**తాడ్వాయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మారు మూలలోని కొడిసెల ఆశ్రమ హైస్కూల్‌లో పదవతరగతి చదువుతున్న మిద్దె బోయిన సంజయ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్టలు పొందుతున్నాడు. గత నెలలో హన్మకొండలో జరిగిన అండర్ -17 విభాగంలో జరిగిన పోటీలలో 26 టీమ్‌లతో తలపడ్డాడు. వాలీ బాల్ క్రీడలో జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలోకి ఎంపికైయ్యాడు. బాలికలు, బాలుర జట్లను నమోదు చేసుకున్నారు. ఈనెల 26న జరిగే గోదావరిఖని క్రీడలలో పాల్గొంటాడని హెడ్ మాస్టర్, వార్డెన్‌లు తెలిపారు. అతి చిన్న వయస్సులోనే సంజయ్ కుమార్ వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చిపెడుతున్నాడని అన్నారు. వాలీ బాల్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడం ఎంతో గొప్పగా ఉందన్నారు. ఐటిడిఏ ద్వారా తాడ్వాయి మండలం, కొడిసెల గ్రామంలో నడుస్తున్న ఆశ్రమ స్కూల్‌లో చదువుతున్న నిరుపేద విద్యార్థి వాలీ బాల్ క్రీడల్లో



రాణించడం ఎంతో గొప్ప విషయం. పదవతరగతిలోనే ఈ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాష్ట్ర స్థాయికి వెళ్లిపోవడం పాఠశాలకు ఎంతో గర్వంగా ఉందన్నారు. హెడ్ మాస్టర్ తోలెం దేవదాస్, డిప్యూటీ వార్డెన్ చందా కోటేశ్వరరావు విద్యార్థిని శాలువాతో సన్మానించారు. అంతే కాకుండా పాఠశాలలోని మిగతా ఉపాధ్యాయులు ఆలెం జగపగతిరావు, అజ్మీర రవీంధర్, దేవుల భాస్కర్, మొగుళ్లపల్లి, చొక్కారావు , లక్ష్మయ్య, తీగల కృష్ణ, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు, అలెం అశోక్, కంతెం శేషగిరి, సోలెం సాంబయ్య, జిగట భాసర్రలు విద్యార్థిని మెమోంటోలతో సన్మానించి అభినందించారు.

# ముత్యాలమ్మ రోడ్డుకు మోక్షం కలిగేదెప్పుడో



**గ్రామ దేవతల వద్దకు వెళ్లాలంటే అధ్వానంగా ఉన్న రోడ్డు**

**కార్యదర్శి రోడ్డును చదును చేయించాలి**

**కల్వర్టు నుండి ముత్యాలమ్మ రోడ్డుడు సీసి నిర్మిస్తే బాగుంటుంది**

**అన్ని వర్గాల ప్రజల ఆలోచన విధానాలను ఎంపిడివో దృష్టికి**

**తాడ్వాయి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** గ్రామంలో ఏ పండుగ వచ్చినా మొదటిగా బోనాల పండుగ వస్తుంది. ముత్యాలమ్మ, మహాలక్ష్మి దేవతల వద్దకు వెళ్లాలంటే ఆ రోడ్డుపై పిచ్చి మొక్కలు మొలచి అధ్వానంగా మారింది. బోనాల పండుగ రోజున మహిళలంతా బోనాలతో వెల్లి మొక్కులు సమర్పించుకుంటారు. కానీ ఆ రోడ్లను మరమ్మతులు చేసి బాగు చేద్దామనే ఆలోచన లేక పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. లక్షలాది రూపాయలు పెట్టి రోడ్లు నిర్మిస్తున్నారు. మండలంలోని కాటాపురంలో ముత్యాలమ్మ వద్దకు వెళ్లేందుకు దారి వుంది. బురదనీరు ఇరువైపులా పోతుంటాయి. పిచ్చి మొక్కలు మొలచి వున్నాయి. ఈ రోడ్డును బాగు చేసేందుకు దృష్టి పెట్టకపోవడం వింతగా ఉంది. ఎప్పటికైనా ప్రభుత్వం రోడ్లు మంజూరు చేస్తే మా వీధికి వేయండి, మా ఊరుకు వేయండి అని అంటుంటారు. కానీ ముత్యాలమ్మ వీధికి సీసీ రోడ్డు నిర్మించాలని ఎవరూ అనక పోవడం ఏ మాత్రం బాగోలేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకొని ఈ రోడ్డును బాగు చేస్తే బాగుటుంది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామంలోని పలు వర్గాల ప్రజలు, యువత, మహిళలు కోరుతున్నారు. అదే విధంగా మహాలక్ష్మి దేవతను దర్శనం చేసుకోవాలంటే వర్షం కురిస్తే బురదమయంగా మారుతుంది. మహిళలు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిందే. ఈ రెండు రోడ్లను బాగు చేస్తే ఒక సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

## నల్లగొండ వార్త

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్

*నల్గొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమంను ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. నల్గొండ పట్టణంలోని ప్రేరణ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో జరిగే విధులు, రికార్డులు మరియు పరికరాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్క పౌరుడు యూనిఫాం లేని పోలీస్ లాగా నేర రహిత సమాజానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు సందీప్ రెడ్డి, శంకర్, సిబ్బంది సుదర్శన్, కిరణ్ శివరామకృష్ణ, కృష్ణా నాయక్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటూ నిర్బంధాల పాలన కొనసాగించడం సిగ్గుచేటు

**...బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు**



**దేవరకొండ,23అక్టోబర్,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు బిఆర్ఎస్ పార్టీ నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ,మాజి ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి,కూసుకుంట్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్‌లను ముందస్తు అరెస్టు చేయడంపట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను నిర్బంధాల మధ్య నిర్వహించడం అప్రజాస్వామికమని విమర్శించారు.ప్రజా పాలన అంటూ నిర్బంధాల పాలనను కొనసాగించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆవేధన వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన బిఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా ప్రకటించాలి

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా వానకాలం యాసంగి సంబంధించిన రూ.15వేలు వెంటనే రైతుల అకౌంట్లో తక్షణమే జమ చెయ్యాలని, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని హింగే భాస్కర్ అన్నారు. వారు మాట్లాడుతూ.. రైతు ఖాతాలలో రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతుల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతిగా నిలబడి ప్రజాపాలన అని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, మండల కార్యదర్శి కోదాడి మాధవరావు, రైతులు కాంపెల్లి అశోక్, ఇతర గ్రామల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# జిల్లా సగర సంఘం కమిటీ రద్దు

...నవంబర్ 3న జిల్లా ఎన్నికలు

... ఎన్నికల ప్రచార కమిటీ నియామకం

**చండూరు రూరల్,23అక్టోబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా సగర సంఘం కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు.చండూరులో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శేఖర్ సగర హాజరయ్యారు.జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇప్పటివరకు గత 5 సంవత్సరాలుగా పని చేసిన జిల్లా కమిటీ కాలపరిమితి పూర్తి కావడంతో రద్దు చేస్తున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది.జిల్లా నూతన కమిటీని నవంబర్ 3వ తేదీన ఆదివారం ఏర్పాటు చేయనున్నట్లు ,అందుకు ఎన్నికలు జరుపనున్నట్లు కార్యవర్గం తీర్మానించింది.ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీలో పని చేస్తున్న సందుపట్ల లక్ష్మణ్ సగర కన్వీనర్‌గా, కోకన్వీనర్లుగా కల్లెట్ల చిన్న మారయ్య సగర, గంట కృష్ణ సగర,



గంట రాములు సగరలు నియమితులయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి శివప్రసాద్ ప్రసాద్ సగర,కోశాధికారి దయా సగర,సీనియర్ సంఘ నాయకులు రవికుమార్ సగర,కంచర్ల అంజయ్యసగర,రామకృష్ణ సగర,గంట శ్రీనివాస్ సగర,పెండెం వెంకటేష్ సగర,బల్గూరి లక్ష్మయ్య సగర,కొలుగూరి లింగయ్య సగర ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పత్తి కొనుగోలు దారులపై ఆకస్మిక తనిఖీలు

**చండూరు,23అక్టోబర్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ కె.సిద్ధార్థకుమార్ ఆదేశాల మేరకు పత్తి రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం నల్లగొండ లీగల్ మెట్రాలజీ అధికారి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో నాంపల్లి ,చండూరు ,మునుగోడు ప్రాంతాల్లో ప్రైవేట్ పత్తి కొనుగోలుదారులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఒక ప్రాంతంలో వెరిఫికేషన్ చేయని కాంట,బాట్లను వాడటంతో ఆ వ్యాపారస్తునిపై కేసు నమోదు చేశారు.మరో మిగతా ముగ్గురు వ్యాపారస్తులు సైతం వెరిఫికేషన్ సర్టిఫికెట్లు కలిగి లేకపోవడం కారణంగా వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ధ్రువీకరించని బరువులు తూకం వేసే యంత్రాన్ని ఉపయోగించినందుకు , ధ్రువీకరణ పత్రాలు లేనందున నాలుగు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా రైతులు తమ వద్ద ఉన్న పత్తిని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి కొనుగోలు కేంద్రాలలో అమ్మినట్లయితే కనీస మద్దతు ధరకు పత్తిని అమ్ముకునే అవకాశం ఉంటుందని, అంతే కాకుండా పత్తిని అమ్మేటప్పుడు వ్యాపారులు సరైన వేయింగ్ మిషన్లు వాడుతున్నారా లేదా అనే విషయాన్ని ,వాటిపై ప్రామాణిక బాట్లను పెట్టి పరిశీలించి అమ్ముకోవాలని అధికారి రామకృష్ణ సూచించారు.వ్యాపారులు తూకంలో ఎటువంటి తేడాలు చేసినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన జరిమానాలు విధించబడతాయని వారు పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ శాంతి పురస్కారం-2024ను అందుకున్న కోడి శ్రీనివాసులు

...అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,23అక్టోబర్,ప్రభాతవార్త:** డాక్టర్ కోడి శ్రీనివాసులు గత పది సంవత్సరాలుగా సామాజిక రంగంలో ముందుంటూ ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను గుర్తించిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు మంగళవారంరోజు హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంనందు శ్రీనివాసులుకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం-2024ను తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్, బిసి కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ల చేతులమీదుగా అందించి ఘనంగా సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా పేదలకు మరెన్నో సేవలు ముందుకు తీసుకు రావాలని ,దానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో నిత్యావసర సరుకుల





పంపిణీ, హోమియో మెడిసిన్ పంపిణీ, కూతుళ్లు, కుమారులు లేని నిరు పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పుట్టినరోజు సమయాల్లో అనాధలకు అన్నదానం,నిత్యావసర సరుకుల పంపిణీ మొదలైన కార్యక్రమాల గురించి తెలుసుకున్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినట్లు తెలిపారు.తనను అభి నందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి , స్నేహితులు, శ్రేయోభిలాసులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ వ్యవస్థ ప్రాముఖ్యమైనది

...శాఖ పనితీరును తెలుసుకోవాలి

...పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌస్‌పై అవగాహన

...ఎస్ఐ యాదయ్య

చింతపల్లి,23అక్టోబర్,ప్రభాతవార్త: సమాజంలో పోలీస్ వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యమైనదని ,ఆశాఖపై విధులపై విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవాలని చింతపల్లి ఎస్ఐ భీనమోని యాదయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాల మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ విధులు, ఫిర్యాదుల స్వీకరణ,కేసుల నమోదు, కమ్యూనికేషన్ వ్యవస్థ,రికార్డుల నిర్వహణ,లాకప్ గదులు, సిసి కెమెరాల గురించి వివరించారు. పోలీస్ విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు ,పోలీసులు నిర్వహించే విధులపై వివరించారు.అదేవిధంగా విద్యార్థుల నడవడిక ,విద్యార్థి దశలో ఏ విధంగా ఉండాలి,చెడు వైపు వెళ్లకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో వెళ్లడం వల్ల ఎలాంటి ఫలితాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు.వారం రోజులపాటు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా జరుగనున్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామావత్ లక్ష్మి,టీచర్స్ సుందరయ్య,వెంకటయ్య, వినోద్, కృష్ణ, రవి, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్రిగూడ,23అక్టోబర్,ప్రభాతవార్త:**



దసరా పండుగరోజున రోడ్డుప్రమాదంలో మరణించిన కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్యనాయక్ కుటుంబాన్ని బుధవారం పలువురు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.బండి శేఖర్‌గౌడ్ 11వేల రూపాయలు, మాజీ ఎంపిటిసి మారగోని వెంకటయ్య 10వేలు,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వల్లపు సైదులు యాదవ్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిచ్యా నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్య క్రమంలో బండి జహంగీర్,కుంభం మాధవరెడ్డి, జంగయ్య, కృష్ణ,సలార్జాన్, రాములు,దుబ్బగిరి,మల్లేష్, వెంకటయ్య,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

## చండూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**చండూరు,23అక్టోబర్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలోగల పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్టేషన్‌లోని విభాగాలను ,విధులను పోలీసులు నిర్వర్తించే డ్యూటీపై అవగాహన సదస్సును ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.చండూరు సిఐ వెంకటయ్య ,ఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గాంధీజీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పోలీసులు నిర్వర్తించే డ్యూటీపై అవగాహన సదస్సును నిర్వహించి వివ రించారు.ఈ కార్యక్రమంలో సిఐ ఎ.వెంకటయ్య,ఎస్ఐ ఎన్.వెంకన్న, పోలీస్ సిబ్బంది, గాంధీజీ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**చింతపల్లి,23అక్టోబర్,ప్రభాతవార్త:** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు విజుమూరు కృష్ణయ్య మాదిగ ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలో నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా



కొడదుటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా నల్ల కాశయ్య, కార్యదర్శిగా ఎర్ర కిరణ్, సహాయ కార్య దర్శిగా కొడదుటి జంగయ్య, రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఎమ్మార్పిఎస్ దేవరకొండ ఇంచార్జ్‌గా ఆరెకంటి యాదగిరి,ఎంఎస్ఎఫ్, దేవరకొండ నియోజకరవ్గ ఇన్చార్జ్‌గా నల్ల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,శ్రీనివాస్ మాదిగ,నాగార్జున మాదిగ,ఆరెకంటి యాదయ్య, మాసం పెద్దయ్య, బావండ్లపల్లి చెన్నయ్య, ఆరెకంటి జంగయ్య, ఇరిగి శేఖర్,నల్ల శంకర్, విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# సిమెంటు పరిశ్రమ ఏర్పాటును వెంటనే ఉపసహరించుకోవాలి

స్వచ్ఛందంగా ప్రజాభిప్రాయ సేకరణకు తరలిన నాయకులు, ప్రజలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలోని రామన్నపేట మండలంలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంటు పరిశ్రమ ఏర్పాటుపై అధికారులు బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. కాలుష్య కారక సిమెంటు పరిశ్రమ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఫ్లెక్సీలు, ప్లేకార్డులను ప్రదర్శించారు. నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేసి గోబ్యాక్ అదాని గోబ్యాక్ అంబుజా సిమెంట్ పరిశ్రమ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే దుమ్ము, ధూళి, బూడిదతో పంటపొలాలు నాశనం అవుతాయని, ప్రజల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని వాపోయారు. డ్రైపోర్టు అని చెప్పి సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఎలాంటి పరిశ్రమలనైన ఈ ప్రాంతంలోకి రానివ్వకుండా ప్రజలందరూ



తిరగబడతారని, ఇలాంటి పరిశ్రమలకు మద్దతు నిచ్చేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాటం వెంకటేశం, మర్రి జలందర్ రెడ్డి, చేకూరి గణేష్, మాదిగ, పొట్లపల్లి నర్సింహ్మా, పొట్లపల్లి చిన్నస్వామి, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం లింగస్వామి, చింతకింది తిరుమలయ్య, మాచర్ల యాదగిరి, ఆవుల జానయ్య, కుర్రు సత్తయ్య, పున్న విష్ణు, బండారు వెంకన్న, ఏర్పుల దామోదర్, మోర ధనుంజయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుండీ ఆదాయం 32 లక్షలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు గత 70 రోజులుగా సమర్పించిన కానుకల హుండీలను బుధవారం స్వామి వారి మహామండపంలో, గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో లెక్కించారు.దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు బి.సుమతిల పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో గట్టుక్రింద అమ్మవారి హుండీల ఆదాయం రూ.7,72,730/-, గట్టుపైన స్వామి వారి హుండీల ఆదాయం రూ.24,43,040/- మొత్తం రూ.32,15,770 /- ముప్పైరెండు లక్షల పదిహేను వేల ఏడు వందల డెబ్బై రూపాయలు, అదే విధంగా అన్నదానం ద్వారా రూ.1,23,931లు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ప్రకటించారు.కార్యక్రమంలో నందిగామ శ్రీదుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, బ్యాంకు ఆఫ్ బరోడా, నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన యాకారి కృష్ణ సతీమణి వనజ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆవుల యాదయ్య ఆ గ్రామంలోని వనజ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి భర్తను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ. 10 వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆగ్రామ మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ యాకారి మారయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో ఓపెన్ హౌజ్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు, శాంతి భద్రతల సంరక్షణకు పాటుపడే పోలీసు సిబ్బంది కార్యకలాపాలు, పోలీస్ స్టేషన్లో జరిగే విధులు, వాడే పరికరాల పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్.పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది వాడే పరికరాలను , వాటి పనితీరును సవివరంగా వివరించారు.ప్రజల రక్షణకు ఏ విధంగా సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహించారో వివరించారు.ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతకు, శాంతి భద్రతల రక్షణకు పోలీసులకు సహకరించాలని, ఎటువంటి చెడు మార్గాలను అవలంబించకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చరణ్ అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



ప్రముఖ గాయకులు చరణ్ అర్జున్ పుట్టినరోజు సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణకేంద్రానికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి.జి.లింగంగౌడ్.బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నరుపేదలు, నిస్సహాయుల ఆశీస్సులతో చరణ్ అర్జున్ లాంటి మంచి మనుషులు చిరకాలం వర్ధిల్లాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మనం స్వచ్ఛంద సేవాల సంస్థ అధ్యక్షుడు దైద నాగరాజు, పుల్లెంల ప్రసాద్, ప్రవీణ్, ఆదిమల్ల ప్రదీప్, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

*కోదాడ ప్రభాతవార్త:*

ది కోదాడ లారీ అసోసియేషన్ సభ్యులందరం ఐక్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేద్దామని పలువురు ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు తూనం కృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి ప్రధాన సలహాదారులుగా ఆవుల రామారావు, కనగాల నాగేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వీరితోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులను నియమించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీరియల్ విధానానికి కట్టుబడి పని చేయాలని, లోడింగ్ విధానం పెంచుకొనుటకు అసోసియేషన్‌ను అభివృద్ధి చేసుకునేందుకు సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమందల నరసయ్య, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి షేక్ బాబా, మాజీ అధ్యక్షులు గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య, గౌస్, లింగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.




# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు

*కేతేపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల పరిధిలోని రైతులందరూ వానాకాలం 2024లో పత్తి పండించిన రైతులు అందరూ కూడా తమయొక్క పత్తిని బాగా ఆరబెట్టి నిర్ణిత తేమ శాతం 8 నుండి 12శాతం పొడుగు గింజ ఉన్న పత్తిని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, క్వింటాల్‌కు కనీస మద్దతు ధర అయిన రూ. 7521 పొందగలరని తెలిపారు. ప్రస్తుతం ఈనెల 26వ తేది వరకు వర్షాలు పడే సూచనలు ఉన్నందున రైతులు ఇప్పటికే కోసిన పత్తిని సాధ్యమైనంత వరకు ఆరబెట్టుకునే ఏర్పాట్లు చేసుకొని సిసిఐ సెంటర్‌లోనే విక్రయించాలని తెలిపారు. ఎలాంటి పరిస్థితిలో గ్రామంలోకి వచ్చే మధ్యవర్తులకు విక్రయించి నష్టపోవద్దని తెలిపారు. రైతుల దగ్గర నుండి పత్తి కొనటానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిసిఐ ద్వారా చేసింది కావున రైతు సోదరులు గమనించగలరని కేతేపల్లి వ్యవసాయ అధికారి తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి మల్లయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి బుధవారం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పంపిచిన రూ. 15 వేలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 11 వేలు నగదును బాధిత కుటుంబానికి నాయకులు, ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపిటీసీ సభ్యుడు పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుదుద్దడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, పందుల గోపాల్, జనపాల శ్రీను, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, కురుపాటి లింగయ్య, మర్రి శ్రీకాంత్, మేడబోయిన శ్రీనివాస్, పోలగోని శ్రీశైలం, అనంతుల శంకర్, కంబాలపల్లి లింగస్వామి, బొడ్డు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మానసపల్లికి చెందిన జగంజంపుల రాజేందర్ ఇటీవలే మృతి చెందగా, బుధవారం నిర్వహించిన అతని దశ దిన కార్యక్రమానికి ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు పాల్గొని రాజేందర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో రూ. 12 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్,గంపల శివ, మహ్మద్ మున్నా, గండేపల్లి సతీష్, వెంకట్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుచేసే రైతుకు సత్ఫలితాలు అందాలి ... జిల్లా కలెక్టర్

## మండలంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త*

ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసే రైతన్నకు పంటవిక్రయించే సమయంలో మద్దతు ధర లభించేలా , రైతులు మద్దతు ధరకు అమ్మేలా అధికారులు అవగాహన కల్పించాలని అని సి.నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని చౌడంపల్లి, ఎనుగులదోరి,నార్కట్‌పల్లి గ్రామాలలోని ఐకెపి సెంటర్లను మరియు చైదంపల్లిలోని పత్తిమిల్లును ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా ధాన్యం, మరియు పత్తి కొనుగోలు తీరును ఆయన పరిశీలించి తగు సూచనలు అందజేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా చౌడంపలి కాటన్ మిల్లును సందర్శించి అక్కడ పత్తి రైతులకు అందజేసే మద్దతు ధరలను అడిగి తెలుసుకుని, యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను చెల్లించాలని, లేని ఎడల రైతులు తమకు సమాచారాన్ని అందిస్తే తగు చర్యలు తప్పవని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని కాటన్ మిల్ యాజమాన్యానికి ఆదేశించారు.అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు తీరును పరిశీలించి రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం సరైన తేమ శాతాన్ని ఉంచి రైతులు ధాన్యాన్ని అమ్మి నిర్ణీత మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ ఎక్కడా కూడా రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే కృషి చేస్తుంది రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో పంటను సాగుచేసి అధిక దిగుబడి పొంది మద్దతు ధరకు విక్రయించి సత్ఫలితాలు పొందాలని, ఆ దిశగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని, దీనికి తోడు గ్రామాలలో ప్రజా ప్రతినిధులు సైతం రైతులకు అవగాహన కల్పించాలని, అప్పుడే రైతులు సత్ఫలితాలను పొందుతారని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం నుండి వెంటనే డబ్బు చెల్లించేలా అధికారులు కృషి చేస్తున్నారని ఆయన సూచించారు.ఈ నెల 26 వరకు వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున రైతులు పంట పొలాలవద్దనే ధాన్యాన్ని, పత్తిని ఆరబెట్టుకుని సరైన తేమ శాతంతో నాణ్యమైన ధాన్యం, పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించి సరైన మద్దతు ధరను పొందాలని కోరారు.నల్లగొండ జిల్లాలో మొత్తం 22 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు ఎక్కడైనా తమ పంటను విక్రయించవచ్చు గాని నాణ్యత తప్పనిసరిగా ఉంటేలా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో ఎండబెట్టె సతుపాయాలు ఉండవకపోవచ్చు కావున పూర్తిగా ఎండిన నాణ్యమైన ధాన్యాన్నే తీసుకురావాలని అన్నారు.ఐకెపి సెంటర్లలో, గన్నీ బ్యాగులు, తూకం వేసే యంత్రాలు, తేమ శాతాన్ని కొలిచే యంత్రాలపై ఆరా తీశారు.ఎంత ధాన్యం వచ్చినా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉండాలని నిర్వాహకులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ సిపిఓ కృష్ణారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, వరలక్ష్మి, కాటన్ మిల్లు యాజమాన్యులు శ్రీధర్ రెడ్డి, కల్పన,నార్కట్‌పల్లి మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సుధాకర్, డిటి, ఏపిఎం, సిసి కమిటి సభ్యులు, స ంబంధిత సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోంది

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :*

ప్రస్తుతం రాష్ట్రంలో అప్రజాస్వామిక పరిపాలన సాగుతోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. బుధవారం రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు వెళుతున్న ఆయనను మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో రామన్నపేటలో అధాని సిమెంట్ పరిశ్రమ నిర్మాణం చేయలేరన్నారు. పరిశ్రమ ఏర్పాటును అన్ని వర్గాల ప్రజలు మొదటి నుండి వ్యతిరేకిస్తున్నప్పటికీ అధికారులు పరిశ్రమ ఏర్పాటును ఉపసంహరించుకోకపోవడం ఆంతర్యం ఏంటన్నారు. ఒక ప్రతినిధిగా అభిప్రాయాన్ని తెలిపేందుకు వెళ్తున్న తనను అరెస్టు చేయడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరితో రామన్నపేట ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అదానీతో చేతులు కలిపి రూ. వేల కోట్ల చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రాన్ని అదానికి తాకట్టు పెట్టాలని చూస్తున్నాడనీ ఆయన ఆరోపించారు. నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యే ఉన్న ప్పటికీ కాలుష్యకారక సిమెంటు పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోలేక పోతున్నారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు స్థానిక గ్రామాల ప్రజలు రాకుండా వందలాది మంది పోలీసులను మోహరించిచి అడ్డుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా రామన్న పేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనైనా నిర్మాణం కానివ్వకుండా అడ్డుకుంటామన్నారు. అనంతరం ఆయనను నాంపల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించి వ్యక్తిగత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 23 ప్రభాతవార్త*

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, రాఘవరెడ్డి, చెవుగోని సైదులుగౌడ్, పోతుల రవి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి నోచుకోని దేవరకొండ మున్సిపాలిటీ

**...ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మాత్రం మారలేదు**

**...నేటికీ ఫుట్ పాత్‌ల సమస్య బావిలో కప్పలా ఉండిపోయింది**

**...ఆదాయం వస్తున్నా అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతుంది**

**...సమస్యలకు నిలయాలుగా పలు కాలనీలు**

**...అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి**

*దేవరకొండ,23అక్టోబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ మున్సిపాలిటీ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది.గ్రామ నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా పెరిగినా సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి.ఆశించిన మేరకు పట్టణ పారిశుధ్యం విషయంలో వెనుకబడిపోగా , దానికి దగిన పురోగతి కనిపించకపోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది.ఏ ప్రభుత్వం వచ్చినా ,ఎందరు అధికారులు మారినా దేవరకొండ పట్టణ ప్రజల బతుకులు మారడంలేదు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా పాదచారుల కోసం అధికారులు ఫుట్‌పాత్‌లు నిర్మించారు.నేడు పట్టణంలో చిన్న పెద్ద దుకాణ యజమానులు వారి వ్యాపారాలకోసం ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడంతో పాదాచారులు నడవలేని దుస్థితి నెలకొంది.నేటికీ ఈ ఫుట్‌పాతన సమస్య బావిలో కప్పలా ఉండిపోయింది.గతంలో గ్రామ ,నగర,పంచాయితీగా ఉన్న దేవరకొండ అనంతరం 2018 సంవత్సరంలో మున్సిపాలిటీగా మారింది.ప్రస్తుతం మున్సిపాలిటీ విస్తీర్ణం 26.27ఎస్క్వ కి.మీ,20 వార్డులు, నివాస గృహాలు 89, పట్టణ జనా భా36245,ఓటర్లు 21590వేలకు పైగా ఉన్నాయి.ఆస్తిపన్ను ,నీటిపన్ను ,లేఔట్ ఫీజు, భవన నిర్మాణ అనుమతుల ఫీజు, మంచినీటినల్లా కనెక్షన్ ఫీజు మొదలగు వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి ప్రజలు కట్టాలి.ప్రతి సంవత్సరానికి దేవరకొండ పట్టణ ప్రజలు పన్నుల రూపంలో సుమారు 3కోట్లు కడతారు.అధిక మొత్తంలో ఆదాయం వస్తున్నా నేటికీ పట్టణ ప్రజలు మాత్రం మున్సిపాలిటీ అందించే అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్నారు. పలు కాలనీల రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో నడవడానికి ప్రజలు , విద్యార్థులు, వృద్ధులు ,వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని కాలనీలు మరీ బురదలో నడవక తప్పడంలేదు.మిషన్ భగీరథ పేరుతో కాలనీలలో రోడ్లను తవ్వి అసంపూర్తిగా పూడ్చడందాా దుమ్ము ధూళి రావడమే కాకుండా అదేక్రమంలో చినుకు పడితే చాలు రోడ్డు కాలనీ అనే తేడా లేకుండా చిత్తడిగా మారుతూ ఉన్నాయి.ప్రస్తుతం మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం ఘోరంగా మారింది.పలు కాలనీలలో సిసి రోడ్లు, లైట్లు లేవు.గుంతల రోడ్లతో ప్రజలు ప్రతీరోజు భయపడుతున్నారు.అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడితప్పుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వేలకు వేలు వేతనాలు తీసుకుంటేఉ ప్రజలకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారు.పన్నుల రూపంలో ప్రజలను ముక్కుపిండి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి సమయానికి సేవలందించలేకపోతున్నారని విమర్శలు నేటికీ ప్రజలనుండి వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ కార్యాలయాలలో మొత్తం ఇదే తంతు నడుస్తుంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దేవరకొండ పట్టణంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల పని తీరును పర్యవేక్షించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు.





# గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడలు ప్రారంభం

## -విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మహాత్మాజ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం జిల్లాస్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. క్రీడల ప్రారంభానికి ముఖ్యఅతిధులుగా మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్‌రాజుహాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలపై మక్కువ పెంచుకొనివారి అభిరుచి కనుగొనంగా ఉన్న క్రీడలు ఎంచుకొని క్రీడల్లో రాణించడంతో పాటు మానసికోల్లాసం పొందాలన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందించడంతోస్నేహ సంబంధాల్ని మెరుగు పరుస్తాయని, విద్యార్థులకు ఉన్న క్రీడాభిరుచిని గుమనించి ఉపాధ్యాయులు వారిని అందుకు సన్నద్ధం చేయాలన్నారు.14 పాఠశాలలో పాల్గొనే ఈ క్రీడల్లో వివిధ అంశాల్లో తమ ప్రతిభను క్రీడాకారులు ప్రదర్శించారు. క్రీడల ప్రారంభం రోజు నిర్వహించిన షాట్‌పుట్‌క్రీడల్లో అనంతగిరి గురుకుల పాఠశాల విద్యార్థిని సిహెచ్ శ్రావ్య ప్రథమస్థానంలో నిలువగా, గుడు గుంట్లపాలెం గురుకుల పాఠశాలకు చెందినఎ. అస్మిత ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. డిస్కో విభాగంలో అప్పాజీపేట గురుకుల పాఠశాలకు చెందిన కె.కీర్తి ప్రథమస్థానం, సింగిరెడ్డి పాలెంగురుకుల పాఠశాలకు చెందిన కె.సువార్త ద్వితీయ స్థానం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. లీగ్ దశలో కబడ్డీ దేవరకొండ -అనంతగిరి జట్లుతలపడక దేవరకొండ జట్టు విజేతగా నిలిచిందన్నారు. ఖోఖో భాగంలో గుడుగుంట్లపాలెం-నల్లగొండ తలపడగా నల్లగొండ జట్టు విజేతగానిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమాదేవి, రిటైర్డ్ ప్రిన్సిపల్ నర్సింహ్మారెడ్డి, పిడి ఇందిరారెడ్డి, ఇటిసి సరిత,టిడబ్ల్యు అనూష, నాగలక్ష్మి, సరిత,పిఇటి శాంతి, అధ్యాపక బృందం మాజీ సర్పంచ్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.





# రోప్ వే పనులు పరిశీలించి అధికారులతో సమీక్ష

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం భువనగిరి రూపే పాయింట్‌ను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించి



పనులు జాప్యం జరగకుండా త్వరితగతిన ప్రారంభించాలని తెలిపారు. రోప్ వే పూర్తి అయి అభివృద్ధి జరిగితే టూరిజం స్పాట్‌గా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కలెక్టర్ హనుమంత్ కొండిబా జెండాగే, టూరిజం స్టేట్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రామంజుల రెడ్డి, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల అదనపు కల్టెర్ ఆకస్మిక తనిఖీ

*డిండి,అక్టోబర్ 23,ప్రభాతవార్త*

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచందర్ డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గతంలో పిల్లలకు ఎలుకల దాడి వల్ల గాయపడిన వారి వివరాలను పరిశీలించి ఇక ముందు జరగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో తనిఖీలు నిర్వహించి పిల్లలకు పోషకాహారం అందించాలని, క్రమం తప్పకుండా మెను ప్రకారం గుడ్లు అందజేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో ఎస్సీ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌజ్

# కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నేడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు, విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనితీరు, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సిసి కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబందించిన కిట్ తదితర స్టాల్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మిషన్ పరి వర్తన్‌లో భాగంగా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల సేవించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు భవిష్యత్తులో జరిగే పరిణామాలపై అలాగే డయల్ 100 ల ఉపయోగం సిసి టీవీల ప్రాముఖ్యత పైన పోలీస్ కళాజాత బృందం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను, ఆర్ఎస్ఐలు కళ్యాణ్ రాజ్, రాజీవ్, సాయిరాం, నాగరాజు, శ్రావణి, మమత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*బీబీనగర్, అక్టోబర్ 23 పభాతవార్త*

బీబీనగర్ మండలం మక్త అనంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, గూడూరు, జైనపల్లి, కొండమడుగు, నెమరగొమ్ముల గ్రామాల్లో సింగిల్‌విండో ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ ంసదర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, వాకిటి సంజీవరెడ్డి, కె.కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కొలిచెలిమి శ్యామ్, పలురువు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 23 పభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం పిఎసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధ వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయ న మాట్లాడుతూ రైతులు పండించిన చివరి వడ్ల గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడకుండా కొనుగోలు కేంద్రాలకు సహ క ంరించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్.సురేష్ నాయక్, డైరె క్టర్లు కిషన్ నాయక్, బొడ్డుపల్లి గాలయ్య, ఉప్పల కృష్ణ, ముత్యాల అంజయ్య, బెల్లంకొండ పారి జాత, శంకరయ్య, నాయకులు ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీస్, ముందుగుల బాలక్రిష్ణ, భిక్షపతి నాయ క్, నో ముల మాధవరెడ్డి, కొన్‌రెడ్డి నర్సింహ తదిత రులున్నారు.



# అకాల వర్షం..అపార నష్టం

### వేల ఎకరాలలో పంట నష్టం..అదుకోవాలని కోరుతున్న రైతన్నలు

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



అకాల వర్షంతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లుతుంది. లక్షల రూపాయలు వెచ్చించి పెట్టుబడులు పెడితే పంటలు చేతికి వచ్చేసమయంలో కురుస్తునన వర్షాలు భారీగా నష్టాన్ని మిగుల్చుతున్నాయి. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో వేల ఎకరాలు సాగు చేయగాసాగు చేసిన వరి పైరు కోతకు వచ్చింది. మిగిలిన వరి పైరు మొత్తం కంకి వేసి గింజపోసుకునే దశలో ఉన్నాయి. ఈ విధంగా రైతులు వరిపైరుసాగు కోసం ఎకరానికి 20వేల నుండి 30వేల రూపాయల మధ్య పెట్టుబడి పెట్టారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో గత 15 రోజుల నుండిప్రతి రోజు వర్షం పడుతూ రైతన్నలకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తోంది. మంగళవారం గాలి దుమ్ముతో కూడిన వర్షం రావడంతోమండలంలోని పలు గ్రామాల్లో పైరు అంతా నేలపై పడడంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. వరి పైరు కోతకు రావడంతో రైతులు వరి కోతలుప్రారంభించడానికి సిద్ధమవుతుండగా మండలంలో ప్రతి రోజు ఏదో ఒక సమయంలో వర్షం పడుతోంది. దీంతో వరి కోతలు అలస్యమయ్యే ప్రమాదంకూడా ఉంది. వరి కోత కోస్తే వెంటనే ధాన్యం అరబోయాలి. అదే విధంగా రైతులు అరబోయడానికి రైతు భయపడుతున్నారు. ఏ సమయంలో వర్షంవస్తుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. తుఫాను ఒక దాని వెంట ఒకటి రావడంతో రోజు వర్షం పడుతూ వర్షాకాలన్ని తలపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సన్నదాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మి ప్రభుత్వం ఇచ్చే బోనస్ తీసుకోవాలని అశపడ్డారు. కానీ ప్రతికూల వాతావరణం వల్ల ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోతుందని రైతులు నిరాశరపడుతున్నారు. సివిల్ సప్లయ్ నిబంధనల ప్రకారం ధాన్యం అరబెట్టాలంటే పొడి వాతావరణం అవసరం. ప్రస్తుత వాతావరణం లేకపోవడంతో కోసిన వెంటనే ధాన్యాన్ని దళారులకు, మిల్లులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వం మద్దతు ధరతో పాటు ప్రభుత్వమిచ్చే 500లో బోనస్ కూడా రైతు నష్టపోవాల్సిన పరిస్థితి ఉందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

### టూటౌన్ సిఐ పి.నాగార్జున

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



అక్రమంగా నిల్వ చేసిన 37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు గుర్తించి సీజ్ చేశారు.పట్టణ టూటౌన్ సిఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం..త్రిపురారం మండలం రూపులతండాకు చెందిన పాతులోతు బాలు కొంతకాలంగా బంగారుగడ్డ,రామచంద్రగూడెం కాలనీల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నాడు. బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా ద్విచక్రవాహనంపైతరలిస్తు పట్టుబడ్డాడు. విచారణలో గదిలో నిల్వ చేసిన 73 బస్తాలను గుర్తించి రెవిన్యూ అధికారుల సమక్షంలో పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

# బాబురావుకి పలువురి అభినందనలు

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



దేవరకొండ నుండి నల్లగొండ సర్కిల్ విద్యుత్ కార్యాలయంలో జూనియర్ ఎకౌంట్ అఫీసర్గా ఇటీవల బదిలీపై వచ్చిన కొత్తపల్లి బాబురావునుబుధవారంవలువురు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అందరి సహకారంతో విధుల పట్ల నిష్పక్షపాతగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పనిచేస్తానన్నారు. అయనను పుష్పగుచ్చంతో అభినందించిన వారిలో లైన్‌మెన్ జి.శ్రీరాములు. పి.కృష్ణయ్య,

# .ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అత్యుత్తమంగా అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు ఎంసెట్, నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ముఖ్య అతిధి లక్ష్మయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు శ్రీనివాసులు, నరసింహారావు, ప్రశాంతి, జానకిరాంరెడ్డి, అంజయ్య, నరసింహాచారి, శ్రీనివాస్, సునీత, ప్రసాద్, గణేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.



# పట్టాల రద్దు ఏక పక్షం..అసత్య అరోపణలు చేయడం సరైంది కాదు

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెం శివారులో తమ పేరిట ఉన్న పట్టా భూములను రెవిన్యూ అధికారులు రద్దు చేయడం ఏకపక్షమనిపట్టాదారులు అమటి రామాంజనేయులు, వింజం ముసలయ్య, సాధినేని శ్రీనివాస్‌రావులు అన్నారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూతాము ప్రభుత్వ భూమి అక్రమించలేదని, పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన హక్కుదార్ల నుండి భూమి సర్వే చేయించి మరీ కొనుగోలు చేసినట్లుపేర్కొన్నారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉన్నట్లు అసత్య అరోపణలు చేయడం సరైంది కాదన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# శ్రీనివాసరెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### - పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి

*నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు తరపున పోటీ చేస్తున్న పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమ ంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పిఆర్ టియుతో పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి, కందిమల్ల సైదులు, మధుసూదన్‌రెడ్డి, దయాకర్, శ్రీను, మునగాల, గరిడేపల్లి, అనంతగిరి, మఠంపల్లి మండలాల అధ్యక్షులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, జహీర్‌ఖాన్,లింగారావు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి

### - బిసి సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ డి.ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త*



బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటి కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల వల్ల బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నందున వెంటనే ఈడబ్ల్యుఎస్ ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ పరీక్షలలో ఎక్కువ మార్కులు వచ్చిన బిసిలకు ఉద్యోగాలు రాకుండా తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాల వారికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. జి.వో.నెం.29ను రద్దు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా తునికపాటి మల్లాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డపల్లి సుందరయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తునికపాటి జగన్నాధచారి, తుంగతుర్తి జానకి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# పంట పరిశీలించిన వ్యవసాయాధికారి

*మిర్యాలగూడ, అక్టోబర్ 23 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం కేజెఆర్ కాలనీలో రైతు ధనావత్ శ్రీహరి పొలంలో పురుగు మందు పిచికారి చేయగా ఎండి పోయిన వరి పొలాన్నిబుధవారం మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ పరిశీలించారు. పురుగు మందు డోస్ ఎక్కువ కావడం వలనపంట కొంత మేర దెబ్బతిన్నదని నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట :
సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేట, లాల్‌తండా, జాటోతండా మరియు రమాల తండాలో అకాల వర్షాలతో జరిగిన నష్టాన్ని సిపిఎం బృందం బుధవారం పరిశీలించారు. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అకాల వర్షాల కారణంగా వరి పొలాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి అన్నారు. రైతులు అప్పులు చేసి పంటలను పండిచిన్నప్పటికి అకాల వర్షాలతో వర్షంతో వేల రూపాయల అప్పులు తీసుకొచ్చి సేద్యం చేసే రైతులు నోటి దగ్గరికి వచ్చే సరికి సే ప్రయత్నించినా, ఈ వర్షాలవల్ల వారు తీవ్ర రైతులు నష్టపోయారు అని చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులు తక్షణమే వర్షాలతో పడిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని వెంటనే అంచనాలను పంపించాలని రైతుల సహాయం కోసం



ఆయన ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకి ఎకరాకు 50,000 రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాదు, రైతు రుణమాఫీని అమలు చేయాలని కూడా కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు మండల కార్యదర్శి శేఖర్, మండల రైతు సంఘం శేఖర్ రెడ్డి, బీమ్లా నాయక్, జుమ్లా నాయక్,రవి నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## డాక్టర్ సుదర్శన్‌నాయుడు వైద్య సేవలు ఎనలేనివి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ ప్రాంతంలో ఒక గొప్ప వైద్యుడిగా అతి తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించిన వంగత డాక్టర్ సుదర్శన్‌నాయుడు సేవలు ఎనలేనివని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. బుధవారం దివంగత సుదర్శన్ నాయుడు దశదిన కర్మ కార్య క్రమం కొండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ఎంతో మందికి వైద్యసేవలు అందించి అందరి గుండెల్లో స్థానం సంపాదించుకొని అకస్మాత్తుగా డాక్టర్ సుదర్శన్ నాయుడు చనిపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మ శాంతించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సాముల శివారెడ్డి, రౌతు వెంకటేశ్వరరావు, ఇట్టిమళ్ల బెంజిమన్, కోడిఉపేందర్, డిసిసి ఉపాధ్యక్షులు దేవిశెట్టి రామ్మూర్తి, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, న్యాయవాదులు బాలకృష్ణ, జక్కుల వీరయ్య, జక్కుల నాగేశ్వరరావు, విజికె.మూర్తి, రవి కుమార్, ఉదారి యాదగిరి, చెనగాని యాదగిరి, ధూళిపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో అధిక దిగుబడులు

**...ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ఉషారాణి**

మోతె,23అక్టోబర్,ప్రభాతవార్త:
అధిక సాంద్రత విధానంలో పత్తి సాగు చేస్తే దిగుబడి పెరిగి లాభసాటిగా ఉంటుందని సిపిసిఆర్ కోయంబత్తూర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.ఉషారాణి రైతులకు సూచించారు.బుధవారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో పత్తి అధిక సాంద్రత పద్ధతి సాగుపై క్షేత్ర దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతుల్లో మొక్కల సంఖ్య పెరగడంవల్ల పత్తి దిగుబడి పెరుగుతుందని , కూలీల సమస్యను తగ్గించడానికి యాంత్రీకరణ విధానాలను వాడాలని పత్తి సాగులో మెలకువలు వివరించారు.ఈ పద్ధతిలో సాగు చేపట్టిన రైతులకు జాతీయ ఆహార మిషన్ నుంచి విత్తనాలు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి అయ్యే ఖర్చు ఎకరానికి రూ.6 వేలు జమ





అవుతాయని తెలిపారు.ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రం సేద్యం విభాగపు శాస్త్రవేత్త డి.నరేష్, మృత్తిక శాస్త్రవేతనత ఎ.కిరణ్,మండల వ్యవసాయ అధికారి అరుణ, యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్, రైతులు పి.మల్లారావు, ఉప్పలయ్య,గంగయ్య, వి.వెంకన్న, ఎలమంచి నగేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్‌పై విద్యార్థులకు అవగాహన

త్రిపురారం,23అక్టోబర్,ప్రభాతవార్త:
పోలీస్ వ్యవస్థ పనితీరు ,చట్టాలపై విద్యార్థులు విధిగా అవగాహన కలిగి ఉండాలని హాలియా పోలీస్ వలయాధికారి జనార్ధన్ గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ నుండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులతోపాటు చట్టాల అమలు,శాంతిభద్రతల పరిరక్షణ,ఆయుధాల వినియోగం,బాధితులు ఫిర్యాదుల సమర్పణ,ఆపత్కాలంలో పోలీసులనుండి బాధితులకు అందాల్సిన సహాయం తదితర పలు అంశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిదంగా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండను మార్చేందుకు జిల్లా పోలీస్‌శాఖ వినూత్నంగా చేపట్టిన మిషన్ పరివర్తన్‌లో భాగంగా డ్రగ్స్ వినియోగం,రవాణా, విక్రయంపై వ్యక్తిగతంగా,



సామాజికపరంగా కలిగే దుష్పరిణామాలను ఎస్ఐ వై.ప్రసాద్‌తో కలిసి విద్యార్థులకు తెలియజేశారు.అంతకుముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి,ఈపూరి వీరయ్య, తదితరులు ఉన్నారు.

## పెంటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు

నూతనకల్,23అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన గంట పెంటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరు గతంలో 30 సంవత్సరాలు గ్రామపంచాయతీ వర్కర్‌గా పని చేశారు.పెంటయ్యది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విషయాన్ని గ్రామస్తులు తెలుసుకొని వారి కుమారులైన గంట వీరయ్య,గంట వెంకన్నలకు 16వేల రూపాయలను ఆర్థిక సహాయంగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గంట నాగయ్య,రవిశంకర్, రామకృష్ణ,రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య, గంట మధుసూదన్,పిల్లమర్రి అశోక్, మధుకర్,లింగరాజు,రామస్వామి, నరేష్,గోపయ్య, మల్సూర్, హరికృష్ణ,వీరయ్య, సోమలింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

నూతనకల్,23అక్టోబర్,ప్రభాతవార్త:
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మహేందర్‌నాథ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశానుసారం కళాజాతర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ,గంజాయి డ్రగ్స్,మత్తుమందులు, గుట్కాలపై పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు ఖాతా,ఓటిపి వివరాలు అడిగితే తెలపవద్దని సూచించారు.సైబర్ నేరాలు,మోసాలకు గురైనవారు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య, వెంకన్న, రమేష్, కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.





## పోలీసు అమరవీరుల కుటుంబాల పరామర్శ



ప్రభాతవార్త, సూర్యాపేట :
సూర్యాపేట జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ సిఐ రాజశేఖర్ సందర్శించి పరామర్శించారు. పోలీసు అమరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుంది, పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధికారులు కృషి చేస్తారు అని పట్టణ ఇన్స్‌పెక్టర్ తెలిపినారు. పోలీసు అమరులు హెడ్ కానిస్టేబుల్ బడేసాహెబ్, హోంగార్డు మహేశ్వర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్, పోలీసు సంఘం సభ్యులు వెంకన్న, ఎయస్ఐ శంకర్, అమరుల కుటుంబ సభ్యులు ఉన్నారు. నకిరేకల్‌లో నివాసం ఉంటున్న పోలీసు అమరవీరులు కానిస్టేబుల్ లింగయ్య కుటుంబ సభ్యులను ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. కానిస్టేబుల్ లింగయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా కందాల శంకర్ రెడ్డి

నూతనకల్,23అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు కామ్రేడ్ కందాల శంకర్‌రెడ్డిని సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మల్సూర్ భవనం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సిపిఎం పార్టీ రాష్ట్ర,జిల్లా ,మండల సిపిఎం పార్టీ నాయకులకు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.




# రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్యవర్తుల సమావేశం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో బుధవారం రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్యవర్తుల సమావేశం జరిగింది. పట్టణంలోని పూర్వ ప్రస్తుత రియల్ ఎస్టేట్ వ్యాపారులు మధ్యవర్తులు సుమారు 300 మంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్ ప్రతిష్ట తర్వాత ఏర్పడినటువంటి రియల్ ఎస్టేట్ కష్టాల గురించి ఒక్కొక్కరుగా కులం కుశంగా చర్చించడం జరిగింది. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి యొక్క పునర్ ప్రతిష్ట ఆశించిన విధంగా జరగకపోవడం వల్ల దాని తర్వాత రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుందేలు అయిందని, వ్యాపారులు దాని మీద ఆధారపడిన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఎన్నో రంగాలు దివాలా తీసాయని, దాని తర్వాత ఈ యొక్క ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌ను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో పలువురు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైటిడిఏ పర్మిషన్ విషయంలో ఉన్నటువంటి ఆంక్షలు పూర్తిగా తొలగించాలని డిటీసీపీలో ఉన్నటువంటి నియామ నిబంధనలను అమలు పరచాలని, ఒకప్పుడు ఉన్నటువంటి జీపీలే ఓట్లను పునరుద్ధరించాలని, యాదగిరిగుట్టలో ఆగిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రారంభించాలని, గతంలో వెంచర్ల చేసినప్పుడు మిగిలిపోయిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని వ్యాపారులందరూ పేర్కొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్ధుల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత

**-విద్యార్థి నాయకులకు పోలీసులకు మధ్య తోపులాటలో విద్యార్థులకు గాయాలు**

**-కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి**



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఫీజు బకాయిల విడుదలపై రేవంత్ రెడ్డి చేస్తున్న జాప్యం ఏంటని ప్రశ్నించారు. ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే ఛలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాదిమంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ హెచ్చరించారు. ఛలో కలెక్టరేట్ ఆర్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్‌కి వెళ్ళగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం గేట్లు ఎక్కి నిరసన తెలియజేస్తున్న సందర్భంలో విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతికుమార్‌కి మోకాళ్ళకి, చాతిపైన గాయాలు అయ్యాయి. గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజుల బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, చలో సచివాలయం నిర్వహిస్తామని నిరసన తెలుపుతుండగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల డిమాండ్ మేరకు కలెక్టరేట్ పరిపాలన అధికారి విద్యార్థుల వద్దకు వచ్చి వారి సమస్యలు విని విద్యార్థుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తీసుకొని సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, సహాయ కార్యదర్శి మారపాక లోకేష్, జిల్లా సమితి సభ్యులు రాంపక చందు, సాయిచరణ్, నాయకులు ఉదయ్ కిరణ్, సుమన్, విల్సన్, రజిత, ప్రవళిక, సోనీ, రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీలో ఉచిత ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి



ఆలేరు ప్రభాతవార్త:

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఉచిత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పిటీసీ బొట్ల పరమేశ్వర్, ప్రిన్సిపల్ గుజ్జ హరికృష్ణ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అడ్మిషన్‌ల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మాస్ ప్యాకేరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆడిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్ వర్క్ ఫైర్ వేరి ఫైల్ మెకానికల్, అడ్వాన్స్ టిఎన్‌సి మిషిన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎస్ఎస్సి అర్హత పొంది ఉండాలని, కోర్సుల కాల పరిమితి సంవత్సరం రెండు సంవత్సరాలు ఉంటుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఏ.శ్రీనివాసులు, శిక్షణ సిబ్బంది ఆరుట్ల సుకృత్ రెడ్డి, పుప్పాల రాజ్‌కుమార్, చిన్నపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అవగాహన సదస్సు



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1, 2లో బుధవారం జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ నుండి జిల్లా మహిళా సాధికారత బృందం, సఖి కేంద్రం జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం వాళ్ళు మహిళలకు సంబంధించిన హక్కులు, లింగ వివక్షత, బాల్య వివాహాలు జరగకుండా గృహహింస చట్టాలు పిసి పిఎన్డిటి చట్టం ప్రోత్సో చట్టం దత్తత ప్రక్రియ గురించి అనాథ పిల్లలకు స్పాన్సర్షిప్ గురించి బాలల హక్కుల గురించి వివరించారు. ఇందులో భాగంగా అత్యవసర సమయాల్లో ఉపయోగించు ఉమెన్స్ హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 181, 1098 వృద్ధులకు 14567 సైబర్ క్రైమ్, 1930 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం సియో లావణ్య, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్టు భార్గవి, నికిత ఫైనాన్షియల్ లిటరసీ మనీషా, జిల్లా బాలల పరిరక్షణ కేంద్రం సోషల్ వర్కర్స్ శ్వేత, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్‌లు నారా భాగ్య, పలుగుల సరిత పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలి

**-డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




పట్టణంలోని జీనియస్ పాఠశాలలో బుధవారం ఇన్వెస్టేచర్ సెర్మని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్ష్యాలను అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఇన్వెస్టేచర్ సెర్మని కార్యక్రమంలో పాఠశాల క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, గ్రూప్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌గా ఎన్నికైనా విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, అకాడమీకు ఇన్చార్జి జయేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్ కాంపాటి లింగయ్యకు పలువురు నివాళి

మోతె,23అక్టోబర్,ప్రభాతవార్త:



సీనియర్ ఫోటోగ్రాఫర్ కాంపాటి లింగయ్య దశదిన కర్మను బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల కృష్ణ,ఫోటోగ్రాఫర్‌లు లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మండల ఫోటోగ్రాఫర్స్ కుటుంబ సభ్యులకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శేఖర్,కోశాధికారి లింగయ్య, హనుమంతరావు, ఎలమంచి నరసింహారావు,మహేష్ ,రాజు బాలాజి, బ్రహ్మం, అశోక్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

త్రిపురారం,23అక్టోబర్,ప్రభాతవార్త:



సినీ హీరో యంగ్ రెబల్‌స్టార్ ఉప్పలపాటి ప్రభాస్ జన్మదిన వేడుకలను ప్రభాస్ అభిమాన సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు కలకొండ శివ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు,పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాస్ అనుసరిస్తున్న సామాజిక సేవా ధృక్పథాన్ని అలవర్చుకుని సమాజ సేవలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.అదే స్ఫూర్తితో అభిమాన సంఘ సభ్యులు ఆపదలోఉన్న రోగులకు ఉచితంగా రక్తదానం చేయడంతోపాటు స్వచ్ఛదనం,పచ్చదనం,శ్రమదానం ,మొక్కల పెంపకం లాంటి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రఫీ,కిట్టు, బోస్కా నాగరాజు, అభిమల్ల వెంకటేశ్వర్లు, గణేష్,సంతోష్, సయ్యద్,తదితరులు ఉన్నారు.

# జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం కూని

## - మల్లు నాగార్జునరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

*నేరేడుచర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసకు వచ్చే జమిలి ఎన్నికలతో ప్రజాస్వామ్యం కూని అవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బు ధవారం మండలంలోని ముకుందాపురంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల మహాసభలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని. సమైక్య స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. ప్రజాస్వామ్యం , బహుళత్వం, సమాఖ్య విధానాన్ని కోరుకునే ప్రతి పార్టీ జమిలి ఎని న్నకలను వ్యతిరేకించాలని కోరారు. రాజా య్యంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు మద్దతు పలుకుతూ సామాన్య ప్రజలపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు



పారేపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, సిరికొండ శ్రీను, మ్రరి నాగేశ్వరరావు, పర్స నబోయిన సైదులు, అల్వాల శ్రీధర్, జానకిరాములు, ధనుంజయ, మధు, అప్పారావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరిగిపోతుండటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ధరల నియం త్రణ చేయాలని ఈనెల 28న సూర్యాపేటజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట అధిక ధరలను నిరసిస్తూ సిపిఎం పార్టీ శ్రేణులు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ నాగేందర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధిక ధరలు నియంత్రించలేని చేతగాని ప్రభుత్వంగా మారిందన్నారు. పెరిగిన ధరలతో సామాన్యులు, పేదలు బ్రతకలేని పరిస్థితి ఉందన్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం వెంటనే చర య్యలు తీసుకోవాలని, నిత్యావసర వసు ్తవులైన నూనె, బియ్యం, గోధుమలు, పప్పు వంటి వస్తువులు చౌక ధరల దుకాణం ద్వారా తక్కువ ధరలకు అందించాలని కోరారు. ఈ కార్య య క్రమంలో సిపిఎం జిల్లా కమిటి



సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండలపార్టీ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, నాయకులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, నర్సి ంగ్ లింగమ్మ, ఇందిరాల లక్ష్మి మ్మ, ఎలక సోమయ్య గౌ డ్, వెంకటరెడ్డి, చందాల బిక్షం, సిద్దెల వెంకటి, ఉప్పతల గోవిందు, బాణోతు వెంకటేష్‌నాయక్, అర్జున్‌రావు, పంగ వెంకన్న, తురక వీరయ్య, కృష్ణ, లాలయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్ధులకు నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్ధులు పాల్గొని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ఆర్డీవో వి.శ్రీనివాసులు అనా న్నరు. బుధవారం ఆరీ ్డవో కార్యాలయంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రిక ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు మూఢ నమ్మకాలను పారద్రోలేందుకు గ్రామీణ ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. జన విజ్ఞాన వేదిక జిలా ్ల ప్రధాన కార్యదర్శి కలకండ సైదులు మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండలస్థాయి నవంబర్ 21న, జిల్లా స్థాయి నవంబర్ 28న



నిర్వహిసు ్తన్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఈవో భూక్య సైదానాయక్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధా ్యయురాలు జయవాణి దేవి, జయప్రద, శ్రీరాం ఆంజనేయులు, మగ్దుం పాషా, వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్‌కు చెందిన భర్తను కోల్పోయిన మహ మ్మద్ లతీఫా అనే మహిళకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ ద్వారా మంజూరైన రూ.9 వేల విలువ గల కుట్టు మిషన్‌ను బుధవారం జమాతే ఇస్లామి హింద్ సంస్థ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.మజీద్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతంలో పేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆర్థిక సహాయం అందిస్తూ వారికి జీవనోపాధి మార్గాలను చూపెడుతుందన్నారు. దాదాపు 10 కుటుంబాల వరకు వివిధ రకాల ఉపాధి సంబంధించిన హోటల్ సామాగ్రి, తోపుడు బండ్లు, కిరాణా సామాగ్రి తదితర వసు ్తవులు అందించినట్లు తెలిపారు.



# పోలీస్ ఆయుధాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్ధులకు ఓపెన్ హౌస్ కార్య క్రమంలో భాగంగా పోలీ సులు వాడే వివిధ రకాల తుపాకుల వినియోగం, వాటి పని తీరుపై అవగాహన బుధవారం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా సిఐ జి.చరవ ంద రాజు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వివిధ రకాల ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ నిత్యం ప్రజా సేవలో వారి జీవితాన్ని గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల తుపాకులను వినియోగించే పద్ధతులు, ఫోరెన్సి క్ సైన్స్, పోలీసుల రికార్డుల నిర్వహణ, వారి ఉద్యోగ బాధ్యతల విషయం గురించి విదా ్యర్థులకు చక్కగా అవగాహన కల్పించి శాంతి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ య్య, పోలీస్ సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులంతా పాల్గొనాలి

## - మండల విద్యాధికారి వెంకటరెడ్డి

*మేళ్లచెరువు అక్టోబర్ 23 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్లను, కరపత్రాలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 7వ తేదీన పాఠశాల స్థాయిలో, 21వ తేదీన మండల స్థాయిలో, 28న జిల్లా స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు జరుగుతాయని, విద్యార్థులంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జన విజ్ఞాన వేదిక రా ష్ట్ర కమిటి సభ్యులు షేక్ జాఫర్, ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్, నారపురెడ్డి, రోషిరెడ్డి, ఉపేంద్రయ్య, మోహనరెడ్డి, అడవిరాముడు, కృష్ణకుమారి, నాగేశ్వరరావు, బాలరాజు, నర్సి ంహారావు, వెంకట గురువులు, ఉపేందర్‌తోపాటు ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు అక్టోబర్ 23 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతిస్వామి దేవాలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంబ ఆల యంలో, సువర్ణ కాలనీలో వేంచేసి యున్న శ్రీ విఘ్నేశ్వ రస్వామి ఆల యంలో, ప్రియా నగర్‌లో వేం చే సియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం సం దర్భంగా శ్రీగణపతిస్వామివారి సన్నిధిన సహస్ర నామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దై వనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా నగేష్

*నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ పట్టణ కార్యద ర్శిగా నేరేడుచర్లకు చెందిన కొద మగుండ్ల నగేష్ ఏకగ్రీవంగా ఎని న్నకైనట్లు బుధవారం ఆయన విలేకరుల న వూ వే శ ం లో తె లి పా ర ు. ఈనెల22న దిర్శించ ర్లల ో నిర్వహించిన సిపిఎం పార్టీ ప ట్టణ మహాసభలో పార్టీ నా యక ులు ఏకగ్రీవంగా ఎన ్నకు అన్నారు. ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాటం చేయ డంత ోపాటు సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక ్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# బుద్ధగయలో బుద్ధవనాన్ని ప్రమోట్

**బుద్ధగయ బౌద్ధ పర్యాటకుల్ని బుద్ధవనానికి తీసుకరండి**

**ట్రావెల్ ఏజెంట్ల సమావేశంలో టిజిటిడిసి చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి**

*నాగార్జునసాగర్ 23 ప్రభాతవార్త*



ఆచార్య నాగార్జునుడు నడియాడి, మహాయాన బౌద్ధాన్ని ప్రచలితం గావించి మాధ్యమిక బౌద్ధ తార్కిక విధానాన్ని ప్రచారం చేసిన నాగార్జునసాగర్‌లో అలనాటి బౌద్ధ సంస్కృతి ఈ తరానికి తెలియజెప్పడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనానికి బుద్ధగయ సందర్శించే బౌద్ధ పర్యాటకుల్ని తీసుకరావాలని స్థానిక ఆనంద్ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ, చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆఫ్ బుద్దిస్ట్ టూర్ ఆపరేటర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా



హాజరైన రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకం మునుపెన్నడు లేనంతగా ఊపందుకుందని బుద్దిస్ట్ సర్క్యూట్‌తో పాటు బౌద్ధ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి తాము ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బుద్ధవనం బుద్దిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం వీడియోను ప్రదర్శించిన అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బుద్ధవనం ప్రత్యేకతలను వివరించారు. బుద్ధగయలోని ట్రావెల్ ఏజెంట్లు టూర్ ఆపరేటర్ల కోసం త్వరలోనే బుద్ధవనానికి ఒక పరిచయ పర్యటనను (ఫామ్ టూర్) ఏర్పాటు చేస్తామని హాజరైన వారిని బుద్ధవనం సందర్శనకు పటేల్ రమేష్‌రెడ్డి ఆహ్వానించారు. మహా బోధి దేవాలయంలో రమేష్‌రెడ్డి మహా బోధి దేవాలయ నిర్వహణ కమిటీ టిజిటిడిసి చైర్మెన్‌ను, ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ దర్శనం గావించి బుద్ధగయ దేవాలయ విశేషాల పుస్తకాన్ని బుద్ధుని ప్రతిమను బహుకరించారు.

## ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ కనబరచాలి

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



ఎన్ఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్ షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాయనున్న విద్యార్థులకు సూచించారు. బుధవారం ఆయన ఎంపీడీవో బాలరాజురెడ్డితో కలిసి పాఠశాలను సందర్శించి పరీక్షపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉపాధ్యాయులకు ప్రిఫరెన్స్ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఎన్ఎంఎంఎన్ ఇంచార్జి సైదానాయక్, బాలాజీ, నాగార్జున, జనార్ధన్ రెడ్డి, సుధాకర్, సువర్ణ, ప్రభావతి, శ్రీనివాసులు, శ్రీధర్, జానునాయక్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి కార్పొరేట్ విద్య సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా సహకరించాలని ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ కోరారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలకు స్థానిక భాస్కర మెడికల్ హాల్ యజమాని కొండూరు భాస్కర్ సుమారు రూ. 25వేల విలువగల టేబుల్స్ కుర్చీలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత భాస్కర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. మైసొల్ల మత్స్యగిరి కొండూరు సాయి ఉపాధ్యాయులు వరమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదంలో ఆవు మృతి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలంలోని వేల్పల్లి గ్రామ శివారులో జంగంపల్లి గ్రామానికి చెందిన మాటూరి వినయ్ గౌడ్‌కు చెందిన రైతు ఆవు బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మరణించింది. అధికారులు ప్రభుత్వం, వెంటనే రైతును ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకలు వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్‌లను నియమించాలి

*వలిగొండ ప్రభాతవార్త:*





ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలో స్కావ్వెంజర్ పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిదంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి మైసోల్ల నరేందర్, పట్టణ నాయకులు ఏసోఫ్, చేగూరి లక్ష్మణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




## కార్యదర్శుల అసోసియేషన్ మండల అధ్యక్షులుగా అంబేద్కర్

*నాగారం 23 ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారం మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్‌ను బుధవారం ఎన్నుకున్నారు. కార్యదర్శుల అసోసియేషన్ మండల అధ్యక్షులుగా జె. అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా జి. సంతోష్, కోశాధికారిగా వి. వెంకటేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు జి. చంద్రశేఖర్, ఎ. అరుణ్, డి. సతీష్ యాదవ్, టి. శోభన్‌బాబు, బి. గోపి, వి. సురేష్, టి. భవాని, డి. శివకుమార్, ఎస్. కె. నజీర్‌బాబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలన పేరుతో పోలీస్ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య**

*తుంగతుర్తి 23 ప్రభాతవార్త*



రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగడం లేదని ప్రస్తుతం పోలీస్ పాలన కొనసాగుతుందని మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విల ేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట వద్ద నిర్మాణం చేపడ ుతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్తున్న సూర్యాపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎంపిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడంతో రాష్ట్రంలో ప్రజాపాలన బదులు పోలీస్ పాలన కొనసాగుతుందని అన్నారు. అరెస్టు చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని కోరారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మించే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు

## కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు వెపన్స్ పనిచేయు విధానం బులెట్స్, వాకిటాకిలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచిన ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అని పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించుకోవాలని, సన్నవడ్లకు 500 బోనస్ చెల్లిస్తామన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలియచేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న అన్ని సబ్సిడీలను ఎత్తేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వకపోవడం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎగనామం పెట్టడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకవచ్చిన జాతీయ పార్టీకి సహకరించిన కేసీఆర్‌కు చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు చేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు రైతుల సంక్షేమంకోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుతం సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సీసీ విజయలక్ష్మీ, మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, జంగిటి విద్యానాథ్, నల్లగోని బాలకిషన్, ఇజ్జగిరి రాములు, ఆముదాల మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వెంకట్, మసూద్, రమేష్, కృష్ణ, జ్యోతి భాస్కర్, రాజేష్, మహిళ సంఘం సభ్యులు దేవరకొండ లత, భవాని, రజిత, దేవి, వీఓఏ సిద్ధార్థ పాల్గొన్నారు.

# సిద్దేశ్వర ఆలయంలో శ్రీ శివలీలామృతం ప్రవచనం

బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :



శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ నైమిశారణ్య పీఠాధిపతుల వారిచే శ్రీ శివ లీలామృతం గురించి బుధవారం ప్రవచనం చేశారు. గ్రామ భక్తులు ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీ ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

బచ్చన్నపేట, అక్టోబరు 23 ప్రభాతవార్త :



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయాలు చేస్తేనే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట, బసిరెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో కట్కూరు, బండనాగారం, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ సమోంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, బిగ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యంను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, సీఈవో కాశ బాలస్వామి, డీపీఎం వినిత, ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, తిరుమల వీవో అధ్యక్షురాలు దంతురి బాలమని, కొనుగోలు కమిటీ నిర్వాహకులు జి.స్వరూప, కె.రాధిక, ఎం.బాలమణి, వీవోఏ ప్రేమలత, లలిత, బసిరెడ్డిపల్లి మహిళా సంఘం సభ్యులు గార్లపటి భాగ్యలక్ష్మీ, వంగపల్లి కల్పన, చెప్పల భూలక్ష్మ, లక్ష్మీ, ఎద్దు లలిత, వీవోఏ దయ్యాల మాధవి, పలు గ్రామాల్లోను మాజీ సర్పంచ్‌లుమాజీ ఎంపీటీసీల సభ్యులు, పాక్స్ డైరెక్టర్‌లు, పాక్స్ సిబ్బంది, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

# మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

దేవరుప్పుల, అక్టోబరు 23 ప్రభాతవార్త :




మహిళ భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వనర్ దాసగాని సుమ అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై మహిళ భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రోజురోజుకు మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో మెరుగానగ పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి సమస్యలు మహిళలకు ఎంతగానో ఇబ్బందికరంగా మారిందన్నారు. పాలకవర్గాలు తక్షణమే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహిళలపై ప్రత్యేకంగా చర్చలు జరిపి రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు మహిళల అవగాహన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు, విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా లోకంగా మేధావులను విద్యార్థులను ప్రొఫెసర్లను ఏకం చేసుకుని ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కో కన్వీనర్ కీర్తన, నాయకులు మానస, ధన్వంతి, చందన, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవ శోభ

పాలకుర్తి, అక్టోబరు 23 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో హరిహరులు స్వయంభువులుగా కొలువైన క్షీరగిరి క్షేత్రం శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గణపతిపూజ, కలశపూజ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కలశాలతో జలాభిషేకం చేశారు. అనంతరం 108లీటర్ల ఆవుపాలతో సోమేశ్వరుడికి రుద్రాభిషేకం భక్తి పారవశ్యంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల హరినామ సంకీర్తనలతో ఆలయప్రాంగణం మర్మోగింది. అనంతరం గర్భాలయంలో సోమేశ్వరుడికి తీరొక్క పుష్పాలతో విశేష అలంకరణలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన దీపోత్సవంను తిలకించిన భక్తులు మైమర్చిపోయారు. ఆరుద్రోత్సవ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు కోటిజన్మల పుణ్యఫలం సిద్ధిస్తుందని ప్రగాఢ విశ్వాసం కలిగి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి చర్చి ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ వడ్డెపల్లి చర్చి సర్కిల్ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ట్రాఫిక్ జామ్ కావడం వల్ల వాహనదారులు స్థానికులు ఇబ్బందులకు గురువుతున్నారు. ఈ ప్రాంతము కాజిపేట నుండి కాకతీయ యూనివర్సిటీ అదేవిధంగా హైదరాబాద్ నేషనల్ హైవేకి వెళ్లే మార్గం కావడంతో ట్రాఫిక్ స్థంభించి ఉదయం స్కూల్‌కి వెళ్లే పిల్లలకి ఉద్యోగస్తులకి ఈ ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బందులు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం వల్ల యాక్సిడెంట్లు జరిగిన ప్రాణాలు వదులుతున్నారు. కావున అధికారులు త్వరగా స్పందించి ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ చేస్తున్నారు.

# సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్

పాలకుర్తి, అక్టోబరు 23 ప్రభాతవార్త :




పాలకుర్తి మండల కేంద్రం సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటీషన్ దారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామని పాలకుర్తి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దూలం పవన్‌కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా, గుట్కా అమ్మకాలు వంటివాటిపై ప్రత్యేక దృష్టిపెడుతామన్నారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. పాలకుర్తి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని, తనకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# శాయంపేట ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేటు విద్యాసంస్థలు

శాయంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

శాయంపేట మండలం విద్యాశాఖ అధికారి ఇటీవల బాధ్యతలు చేపట్టిన గడ్డం బిక్షపతిని మండల ప్రైవేటు విద్యాసంస్తల ప్రధాన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి పృథ్వి, కుమారస్వామి, వేద స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్, సోమయ్య, నాగార్జున, స్కూల్ ప్రిన్సిపాల్ గుర్రం అశోక్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.



# అంకితభావం కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళ అభ్యర్థుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో కష్టపడి పనిచేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా వ్యాపారమనేది నమ్మకం, నాణ్యత, సమయంపై ఆధారపడి ఉంటుందని వ్యాపార రంగంలో రాణించేందుకు పోటీని ఎదుర్కోవాలని అలాగే నష్ట భయం ఉంటుందని పెట్టుబడి పెట్టడం ఒకటే మార్గం కాదని పెట్టుబడితో పాటు కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన అభ్యర్థులు లక్ష్యం పెద్దగా ఏర్పాటు చేసుకోవాలని అలాగే వ్యాపారంలో వ్యాపారం ప్రారంభించిన వెంటనే ఎక్కువ లాభాలు రావాలని ఆశ పడకుండా దశలవారీగా అంచెలంచెలుగా పైకి ఎదగాలని అవకాశాల కోసం వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన టైలరింగ్ ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందిన 88 మంది మహిళ అభ్యర్థులకు ధృవపత్రాలు అందజేశారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఈ.రఘుపతి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇప్పటి వరకు సుమారు 5000 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల టైలరింగ్ ఎంబ్రాయిడరీలో 88 మంది మహిళ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ విడత శిక్షణలో భాగంగా పురుష అభ్యర్థులకు సిసి టివిలో 13 రోజుల శిక్షణ, ఏసి మరమ్మత్తులపై 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ శిక్షణ కేంద్రంలో సొంతంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అడ్డూ అదుపులేని అక్రమ వెంచర్లు

..ప్రజల అమాయకత్వమే రియల్ వ్యాపారులకు వరం

..అనుమతులు లేని వెంచర్లకు అధికారుల అండ

..ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

....అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజల విజ్ఞప్తి

చింతపల్లి,23అక్టోబర్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది.రియల్ వ్యాపారులు గద్దల్లా వాలిపోయి అక్రమ వెంచర్లకు తెరలేపి విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను అమాయకులకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.మండల కేంద్రంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా




పుట్టుకొస్తున్నాయి.మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 87లో ఒక ఎకరం భూమిలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేశారు.గ్రామపంచాయతీ నుండిగాని, డిటిసిపి నుండిగాని ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేశారు.దేవరకొండ సబ్ రిజిస్టర్ సహకారంతో ఈ అనుమతులు లేని కొన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని రియల్టర్లు ప్లాట్లను విక్రయించారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఇవ్వవలసిన 10శాతం భూమిని కూడా గ్రామపంచాయతీ



రిజిస్ట్రేషన్ చేయకుండా రియల్ వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన వ్యక్తులకు భవిష్యత్తులో ప్రభుత్వంనుండి ఎలాంటి సదుపాయాలు కలిగే అవకాశం ఉండదని అధికారులు తెలుపుతున్నారు. చింతపల్లి మండల కేంద్రానికి నాగార్జున సాగర్ ,హైదరాబాద్ రహదారి ఆనుకొని ఉండటంతోపాటు హైదరాబాద్ మహానగరం సమీప దూరంలో ఉండటంతో భూములకు రెక్కలు వచ్చాయి.దీంతో రియల్ వ్యాపారులు ఇది అదనుగా భావించి అక్రమ దందాలకు తెరలేపి తమ రియల్ మాఫియాకు అడ్డాగా మండల కేంద్రాన్ని ఎంచుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.సర్వేనెంబర్ 87లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లను ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయిస్తున్న రియల్ వ్యాపారులపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

## ముస్తాబైన కలెక్టరేట్ కార్యాలయం

ప్రభాతవార్త, సూర్యాపేట :



రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనకి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అధికారులతో రాష్ట్ర గవర్నర్ పర్యటన గురించి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో జిల్లాలోని కవులు, కళాకారులు, అవార్డు గ్రహీతలతో, ప్రముఖులతో ముఖాముఖీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గవర్నర్ పర్యటనకి సంబంధించి వివిధ శాఖలచే అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి పిపిటి ద్వారా సంబంధిత అధికారులు కలెక్టర్‌కి వివరించారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. తదుపరి ఏర్పాట్లను పరిశీలించి కలెక్టరేట్ కార్యాలయాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని, జిల్లాలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఛాయా చిత్ర ప్రదర్శన, డిఆర్‌డిఎ, డిడబ్ల్యూఓ, డియంహెచ్ఓ, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖలచే స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు వేణు మాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్‌లు, డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, డిఈఓ అశోక్, డిపిఓ నారాయణ రెడ్డి, డియంహెచ్ఓ కోటాచలం, అగ్రికల్చర్ శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, పశుసంవర్ధన అధికారి శ్రీనివాస్, డిటిడిఓ శంకర్, బిసి వెల్ఫేర్ అధికారి అనసూయ, ఎస్‌సి వెల్ఫేర్ అధికారి లత, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పేదల సంక్షేమం కోరేదే కాంగ్రెస్ ప్రభుత్వం

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

పేదల అభివృద్ధి కోరేదే కాంగ్రెస్ ప్రభుత్వమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆలీవ్ తెలంగాణ వికలాంగుల కార్పోరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 39 బ్యాటరీ ట్రై సైకిళ్లను వికలాంగులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆందిస్తున్న అనేక రకాల పథకాలను నిరుద్యోగులు యువతీ యువకులు వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలు తప్పనిసరిగా ప్రతి కుటుంబానికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ మండలంలో ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కరివిరాల కొత్తగూడెంలోని సర్వే నెంబర్ 10 లో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే రానున్న రోజుల్లో 17 వేల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్‌తో పాటు ఐటిఐ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం మూసి ప్రక్షాళనకు 25 వేల కోట్లు నిధులను మంజూరు చేసినట్లు చెప్పుతున్న బిఆర్ఎస్ నాయకులు అట్టి నిధులను ఏం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన చేసే క్రమంలో ఏ పేద కుటుంబాన్ని రోడ్డున పడేసే వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాదన్నారు. మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతున్నాయని అసలు గూడు లేని నిరుపేదలను గుర్తించి వారికి వర్తింపజేసేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషుకుమార్, తహసీల్దార్ దయానందం, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ శ్రీజ, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ శివశంకర్, ఎఫ్ఆర్ఓ వినోద్, ఐసిపిఎస్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, మిట్టగడుపుల అనూక్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరంలో పాల్గొనాలి

## ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట :

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా నిర్వహిస్తున్న సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 25న జిల్లా పోలీసు కార్యాలయం నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమంలో ఆరోగ్యవంతమైన యువత, ప్రజలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోరారు. మీరు చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుంది అని ఎస్పీ అన్నారు. రక్తదానం చేసే వారు శుక్రవారం రోజున ఉదయం పుష్టికరమైన ఆహారం తీసుకొని 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం కు రావాలని ఎస్పీ కోరారు.